సాక్షి 24|7

చిత్తూరు

సోమవారం
1-1-2018



తిరుపతిలోని ఒక ప్రయివేటు హోటల్లో నూతన సంవత్సర వేడుకలు

కాలం పాదరసంలా కరిగిపోయింది. చూస్తుండగానే ఓ సంవత్సరం చరిత్ర పుటల్లోకి జారి పోయింది. వెనువెంటనే కోటి ఆశలు..ఆకాంక్షలతో మరో ఏడాది అడుగుపెట్టింది. కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఆదివారం రాత్రి జిల్లావ్యాప్తంగా జనం సంబరాలు చేసుకున్నారు.



కన్నెమడుగులో ప్రజాసంకల్ప యాత్ర (ఇన్‌సెట్లో) జగన్‌మోహన్‌రెడ్డి అభివాదం

అదిగో నవలోకం

ప్రజాసంకల్పయాత్రతో
కొత్త ఆశలు

కొత్త ఆశలు చిగురిస్తున్నాయి..కొంగొత్త దారులేవో కనిపిస్తున్నాయి. జనరథాన్ని ముందుండి నడిపిస్తున్న సారథి జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన 'నవరత్నాలు' ఈ నవ్య పథానికి ఊపిరి పోస్తున్నాయి. బడుగు జీవుల్లో అణగారిన ఆశలకు కొత్త సత్తువ అందిస్తున్నాయి. నిస్సహాయ మహిళలు మొదలుకుని నిరాదరణకు గురైన వృద్ధుల వరకూ, లక్ష్మీ కటాక్షం లేని సరస్వతీ బిడ్డల నుంచి..ఆధారం లేని దివ్యాంగుల వరకూ.. కొత్త ఏడాదిలో భరోసానిస్తున్నాయి.

2, 9, 10, 11 పేజీల్లో

నేడు టీటీడీ ఉద్యోగ సంఘాల సమావేశం

తిరుపతి అర్బన్ : టీటీడీ ఉద్యోగుల పట్ల యాజమాన్యం, ఉన్నతాధికారుల వైఖరిపై చర్చించి, నిర్ణయాలు తీసుకునేందుకు సోమవారం ఉదయం 11 గంటలకు టీటీడీ ఉద్యోగ సంఘాలు సమావేశం కానున్నట్లు ఎస్‌డబ్ల్యూయూఎఫ్ ప్రధాన కార్యదర్శి గోల్కొండ వెంకటేశం తెలిపారు. టీటీడీ పరిపాలనా భవనం ఆవరణలో జరిగే ఈ సమావేశానికి అన్ని ఉద్యోగ సంఘాల నాయకులు హాజరుకావాలని కోరారు.



ప్రజావాణి రద్దు

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలోని ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే మీ కోసం ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రద్యుమ్న ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుంచి 11 తేదీ వరకు జన్మభూమి మా – ఊరు కార్యక్రమాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నందున ప్రజలు సమస్యలను అక్కడే విన్నవించుకోవాలని తెలిపారు. 1, 8 తేదీల్లో ప్రజావాణి కార్యక్రమాలను రద్దు చేసినట్లు తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య





మృతదేహాన్ని పరిశీలిస్తున్న సీఐ వేణుగోపాల్

పీలేరు: నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే పీలేరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆదివారం రాత్రి వ్యక్తి హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న సీఐ వేణుగోపాల్, ఎస్ఐ సుధాకర్ రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. మృతుడికి 45 ఏళ్లు ఉంటాయని తెలిపారు. నిందితులు బండరాళ్లతో కొట్టి హతమార్చినట్టు పేర్కొన్నారు. స్థానికంగా విచారించినా ఆచూకీ లభించలేదని, దీంతో గుర్తుతెలియని వ్యక్తి హత్యగా కేసు నమోదు చేయనున్నట్టు తెలిపారు. చిత్తూరు నుంచి డాగ్ స్క్వాడ్‌ను రప్పించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పట్టణంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేశామని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.

ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి



మృతిచెందిన రవీంద్ర నాయక్

వాల్మీకిపురం: ఆటో బోల్తా పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం రాత్రి వాల్మీకిపురం సమీపంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వాల్మీకిపురం పట్టణానికి చెందిన రవీంద్రనాయక్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి మదనపల్లె నుంచి వాల్మీకిపురం వస్తుండగా ఫింగానీ ఫ్యాక్టరీ వద్ద ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో రవీంద్రనాయక్ తీవ్ర గాయాలపాలయ్యాడు. అతన్ని స్థానికులు వాల్మీకిపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ వెంకటేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డయల్ యువర్ ఎస్పీ రద్దు

చిత్తూరు అర్బన్: చిత్తూరులో సోమవారం నిర్వహించాల్సిన డయల్ యువర్ ఎస్పీ, పోలీసు గ్రీవెన్స్‌డేను రద్దు చేస్తున్నట్లు ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని డయల్ యువర్ ఎస్పీ, గ్రీవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. డయల్ యువర్ ఆఫీసర్‌ను సైతం రద్దు చేస్తున్నామని తెలిపారు.

శివరాత్రి ఉత్సవాలకు సిద్ధంకండి

– అధికారులతో శ్రీకాళహస్తీశ్వరాలయ ఈఓ భ్రమరాంబ

శ్రీకాళహస్తి : ముక్కంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఇక 37 రోజుల సమయం మాత్రమే ఉందని శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఈఓ భ్రమరాంబ తెలిపారు. ఆదివారం ఆమె ఆలయ పరిపాలన భవనంలోని సమావేశ హాలులో దేవస్థానానికి చెందిన ముఖ్యమైన అధికారులు, అర్చకులు, వేదపండితులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 8వ తేదీ ఉత్సవాలు ప్రారంభమవుతాయని, గత బ్రహ్మోత్సవాల్లో లోటుపాట్లు ఉంటే అవి పునరావృతం కాకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. బ్రహ్మోత్సవాలకు సమయం చాలా తక్కువ ఉందని, 50 శాతం పనులు నిర్వహించాల్సిన ఇంజినీరింగ్ అధికారులు వెంటనే వారి పనులు ప్రారంభించాలని ఈఈ వెంకటనారాయణకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులు ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అభ్యర్థులు నేరుగాగానీ, తపాలా ద్వారాగానీ కార్యాలయానికి దరఖాస్తులు పంపాలని తెలిపారు. నెల్లూరుకు చెందిన దాత ప్రభాకర్‌రెడ్డి తీసుకుపోయిన ఎనిమిది వాహనాలను బంగారు తాపడం చేయించి త్వరలో అప్పగిస్తారని చెప్పారు. నెల్లూరుకు చెందిన మరో దాత ఆదినారాయణరెడ్డి గురుదక్షిణామూర్తి ధ్వజస్తంభానికి బంగారు తాపడం చేయిస్తారని తెలిపారు. సన్నిధి వీధిలో స్వర్ణముఖినది ఒడ్డున గతంలో ఏర్పాటు చేసిన దివ్యకైలాస గంగ స్నానఘట్టాల వద్ద భక్తులు నది స్నానాలు చేయడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అధికారులు అందరు బాధ్యతగా బ్రహ్మోత్సవాల్లో పనిచేయాలని కోరారు. త్వరలో నిర్వహించనున్న మరో సమావేశంలో అధికారులకు పనివిభజన చేస్తామని ఆమె వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈఓ భ్రమరాంబ

చెరువులో తేలిన విద్యార్థి శవం



మృతుడు వెంకటేష్

గంగవరం: మండలంలోని గంగాపురం గ్రామం సుబ్బిరెడ్డి చెరువులో మూడు రోజుల క్రితం పడిన విద్యార్థి వెంకటేష్(15) ఆదివారం ఉదయం శవమై తేలాడు. మూడు రోజులుగా పోలీసులు, గజఈతగాళ్లు చెరువులో వెతికినా దొరకని శవం ఆదివారం ఉదయం తేలింది. గజ ఈతగాళ్ల సహాయంతో శవాన్ని బయటకు తీశారు. పోలీసులు పరీక్షల నిమిత్తం మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వెంకటేష్ మృతితో అతని తల్లిదండ్రులు, గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపోయారు.

వ్యక్తి ఆత్మహత్య

తవణంపల్లె: మండలంలోని ఎగువ వెంకటాపురం సమీపంలోని మామిడి తోపులో ఆదివారం వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ఉమామహేశ్వరరావు కథనం మేరకు.. ఎగువ వెంకటాపురానికి చెందిన మురళి(53) బుధవారం బయటకు వెళుతున్నట్టు భార్యకు చెప్పాడు. తర్వాత రాలేదు. ఆదివారం సాయంత్రం బంగారుపాళ్యంలో రోడ్డులో ఉన్న మామిడి తోపులో చెట్టుకు ఉరివేసుకున్నాడు. మామిడి తోపులో చెట్లకు నీరు కడుతున్న జయచంద్ర గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అప్పుల బాధతోనే తన తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని కొడుకు మనోజ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వేటకొడవళ్లతో హత్య



పి.కుప్పయ్య (ఫైల్)

పిచ్చాటూరు: కేవీబీ పురం మండలం మఠం గ్రామంలో ఆదివారం వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఎస్ఐ పరశురాం కథనం మేరకు.. మఠం గ్రామానికి చెందిన పి.కుప్పయ్య (51) చికెన్ అంగడి నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం గ్రామ పొలిమేరల్లో ఉన్న బాదం జ్యూస్ ఫ్యాక్టరీ పక్కన పొలాల్లో అతను చనిపోయి ఉన్నట్టు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి వెళ్లి పరిశీలించారు. దుండగులు అతన్ని వేటకొడవళ్లతో నరికి చంపినట్టు గుర్తించారు. అంతేగాక మృతదేహాన్ని 10 అడుగులు లాక్కెళ్లినట్టు ఎస్ఐ తెలిపారు. విషయం తెలుసుకున్న పుత్తూరు సీఐ కొండయ్య సంఘటన స్థలాన్ని చేరుకొని డాగ్ స్క్వాడ్ ద్వారా విచారణ చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. హత్యపై దర్యాప్తు చేస్తున్నామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని సీఐ కొండయ్య చెప్పారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

ఉన్నత విద్యా భవితకు మార్గదర్శిని "ఎమరాల్డ్స్"



తమ కలలను సాకారం చేసుకోవాలనుకునే విద్యార్థుల ఉన్నత భవితకు బాటలు వేస్తున్న విద్యా సంస్థ ఎమరాల్డ్స్ అని ఆ విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఇ.గిరిధర్‌రెడ్డి, కె.విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఆరు బ్రాంచ్‌ల ద్వారా ఇంటర్, డిగ్రీ, పీజీ కోర్సులను ప్రగతి శీలదృక్పథంతో పాటు ప్రొఫెషనల్ నేపథ్యంతో అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ) కోర్సులతో పాటు ప్రొఫెషనల్ విద్యను అందించాలనే లక్ష్యంతో 2007లో ఎమరాల్డ్స్ అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌ను తిరుపతి సమీపంలోని కేఆర్‌పురంలో స్థాపించినట్లు తెలిపారు.



ఉత్తమ అవార్డు గ్రహీత విద్యార్థి ప్రీతిఆచార్య అభినందిస్తున్న డైరెక్టర్లు

పచ్చని పరిసరాలతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం, ఆధునిక ఐటీ ల్యాబ్, అన్ని సౌకర్యాలతో కూడిన తరగతి గదులు, ఏసీ సెమినార్ హాల్స్, ఎల్‌సీడీ ప్రొజెక్టర్, వైఫై తమ ప్రత్యేకతలు అన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన నాణ్యమైన విద్యనందించేందుకు పరిశ్రమ-అధ్యాపక వృత్తిలో అనుభవంగల అధ్యాపక బృందం ఉందన్నారు. అంతేకాక మార్కెటింగ్, ఐటీ, కామర్స్ హ్యూమన్ రిసోర్స్, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్ విభాగాల్లో అపార అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో బోధనలు ప్రత్యేకం. సదస్సులు, అసైన్‌మెంట్లు, పబ్లిక్‌స్పీకింగ్, గ్రూప్‌డిస్కషన్స్, పరిశ్రమల పర్యటనలో భాగంగా మేజర్-మినీ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులకు విద్య, నైపుణ్యం పెంపొందిస్తున్నామన్నారు. ఎయిమ్స్ క్యాంపస్ నందు ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకై పేరొందిన కంపెనీలు అమరరాజ, క్యాపిటల్ ఐక్యూ, ఎయిర్‌టెల్ సిటియస్, ఐబియం, హెచ్‌పి, ఒరాకిల్ ప్రాంగణ ఎంపిక ద్వారా దాదాపు 70% విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు.



ఇంటర్నల్ ఈవెంట్



డిజిటల్ క్లాస్‌రూములు

క్యాంపస్‌కు విచ్చేసే వారిలో హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన రవీంద్ర చిత్తూరు, కిరణ్ పెదడ ఉన్నారన్నారు. క్యాంపస్ సందర్శించిన వారిలో భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ క్రిష్ణమాచారి శ్రీకాంత జస్టిస్ చంద్రకాంత్, జె.డి. లక్ష్మీనారాయణ వంటి ఎందరో ప్రముఖులు ఉన్నారని తెలిపారు.

మరిన్ని వివరాలకు 90007 39992 నెంబర్లలలో సంప్రదించగలరు

ఉన్నత విలువలతో కూడిన విద్య కేవలం 'సీకాం'తోనే సాధ్యం

తిరుపతి నగరంలో గడిచిన 38 సంవత్సరాలుగా కామర్స్ చక్రవర్తిగా బిరుదాంకితుడైన డాక్టర్ టి.సురేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నడుపుతున్న విద్యా సంస్థ 'సీకాం'. 1980లో ఇద్దరు విద్యార్థులతో మొదలై దిన దినాభివృద్ధి చెందుతూ, నేడు నగరంలోనే కాక రాష్ట్రంలో కూడా కామర్స్ విద్యకు చిరునామాగా నిలిచిన ఏకైక విద్యాసంస్థ సీకాం.

ఎంఈసీ+సీఏలో సీకాంకు స్టేట్ 2వ ర్యాంకు

జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంఈసీ+సీఏలో 491/500 మార్కులతో సీకాం విద్యార్థిని పి.మనోజ్ఞ (హాల్‌టికెట్ నెంబర్ -16091169808) స్టేట్ 2వ ర్యాంకు సాధించింది. ఇదే కాకుండా సీనియర్ ఇంటర్ ఎంఈసీ+సీఏలో ఎన్.శివకార్తీక్‌రెడ్డి స్టేట్ 8వ ర్యాంకును, సి.శ్రీజారెడ్డి సీనియర్ ఇంటర్ సీఈసీలో స్టేట్ 2వ ర్యాంకు కైవశం చేసుకున్నారు.ప్రారంభించిన తొలి ఏడాదిలోనే కె.రెడ్డికళ ఎంపీసీలో 94 శాతం మార్కులు సాధించారు.



స్టేట్ 2వ ర్యాంకు సాధించిన పి.మనోజ్ఞ

సీఏ-సీపీటీ ఫలితాల్లో ప్రతి ఏడాది 90శాతం ఫలితాలను సాధిస్తున్న విద్యాసంస్థ సీకాం. అన్ని కోర్సులలో రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించడం ఒక్క సీకాం విద్యా సంస్థలకే సాధ్యం.

డిగ్రీ విద్యకు కేరాఫ్ అడ్రస్ 'సీకాం'

కేవలం విద్యకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా అనేక సాఫ్ట్ స్కిల్స్‌కు ప్రాధాన్యతను ఇస్తూ ప్రతి విద్యార్థిని ఉద్యోగిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళుతున్న విద్యాసంస్థ 'సీకాం'. బీకాం అయిన బీఎస్సీ అయిన ప్రతి ఏడాది అత్యధిక యూనివర్సిటీ ర్యాంకులు సాధించడం సీకాం ప్రత్యేకత. బీకాం+సీఏ మొదటి సెమిస్టర్‌లో టి.మణికంఠ యూనివర్సిటీ స్థాయి మొదటి ర్యాంకు, బీఎస్సీ మొదటి సెమిస్టర్‌లో ఎస్.ఖాదర్నిషా యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించారు. ప్రతి విద్యాసంవత్సరంలో వివిధ క్యాంపస్ ఇంటర్వ్యూలలో 10 కంపెనీలలో 75% మంది విద్యార్థులు ఉద్యోగం పొందడం సీకాం నాణ్యమైన విద్యాబోధనకు నిదర్శనం.

సీఏ కోచింగ్‌లో ట్రెండ్ సెటర్ 'సీకాం'

సీఏ కోచింగ్ కోసం గుంటూరు, చెన్నైలకు వెళ్లడం స్వస్థి పలకండి. సీఏ, ఐపీసీసీలో పూర్తి స్థాయిలో శిక్షణ కోసం చెన్నై, విజయవాడ, హైదరాబాదులకు చెందిన ప్రముఖ సీఏ అధ్యాపకులతో సీకాంలో శిక్షణ ఇప్పిస్తున్నారు. హైదారాబాద్, విజయవాడల నుంచి సీఏ పూర్తి చేసిన అధ్యాపక బృందంతో సీపీటీ, ఐపీసీసీలకు ఫుల్ టైం శిక్షణ అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ సీకాం సీఏ అకాడమి. ఐసీడబ్ల్యుఏలో జాతీయ స్థాయిలో 28వ ర్యాంకు, ఐపీసీసీలో జాతీయ స్థాయిలో 32వ ర్యాంకు సాధించడం సీకాం విద్యాబోధనకు నిదర్శనం.

నూతన పరిచయంగా ఏసీసీఏ...

అంతర్జాతీయ విద్యగా 181దేశాల్లో గుర్తింపు పొందిన ఇంటర్నేషనల్ అకౌంటింగ్ కోర్సు(ఏసీసీఏ)ను సీకాం తొలిసారిగా 2018 విద్యాసంవత్సరం నుంచి పరిచయం చేయనుంది. ఈ కోర్సుతో పాటు అదనంగా డిగ్రీ, పీజీ కోర్సులను యూకే యూనివర్సిటీ ద్వారా పొందే సౌలభ్యంను సీకాం కల్పిస్తోంది.

సీకాంలో అడ్మిషన్ల కోసం 7799045454, 9849046995 నంబర్లలో సంప్రదించాలని సీకాం అధినేత టి.సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు.



సీకాం అధినేత టి.సురేంద్రనాథ్‌రెడ్డిగారు

సాయి సుధా కార్పొరేషన్‌తో ఇంటికి నూతన శోభ

తిరుపతి పళణి థియేటర్‌కు ఎదురుగా ఉన్న సాయి సుధా కార్పొరేషన్‌లో లభ్యమయ్యే ఎలక్ట్రికల్ గృహోపకరణాలతో ఇంటికి నూతన శోభ తెచ్చిపెడుతుందని ఆ సంస్థ అధినేత తడకర సుధాకర్‌రెడ్డి తెలిపారు. సరసమైన ధరలు, నాణ్యమైన గృహోపకరణాలను వినియోగదారులకు అందించాలనే లక్ష్యంతో తమ సంస్థను స్థాపించినట్లు తెలిపారు.



రాయలసీమ బెస్ట్ డీలర్‌షిప్ అవార్డును సుధాకర్‌రెడ్డికి అందజేస్తున్న క్రాంప్టన్ సంస్థ రీజనల్ హెడ్ కోటేశ్వరప్రసాద్

2005 నవంబర్ 1వ తేదీన క్రాంప్టన్ గ్రీవ్స్ సంస్థ గృహోపకరణాల విక్రయానికి రాయలసీమ మొత్తానికి డిస్ట్రిబ్యూషన్ తీసుకున్నట్లు తెలిపారు. ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి సంవత్సరం బెస్ట్ డిస్ట్రిబ్యూటర్‌గా ఎన్నో అవార్డులను అందుకున్న ఘనత తనకు దక్కడం తమ వినియోగదారుల సేవకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అప్పటి నుంచి నేటి వరకు తమకున్న 250మంది డీలర్లు, వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను విక్రయిస్తూ మన్ననలను అందుకుంటున్నట్లు చెప్పారు. తమ వినియోగదారులకు మరిన్ని సేవలందించడానికి ప్రతి ఏడాది ఉచిత సర్వీస్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, జనవరిలో మూడు రోజుల పాటు క్రాంప్టన్ ఉత్పత్తులకు సంబంధించి ఏర్పాటుచేయనున్న ఫ్రీ సర్వీస్ క్యాంపును వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ వద్ద ఫ్యాన్లు, ఎల్‌ఈడి బల్బులు, మోటార్ పంపులు, ఎలక్ట్రిక్/గ్యాస్ గీజర్లతో పాటు పలు గృహోపకరణాలు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. కరెంట్ లేని సమయంలో బ్యాటరీ ద్వారా 3గంటల పాటు నడిచే ఫ్యాన్లు, విద్యుత్ ఆదాకు 5స్టార్ రేటింగ్ గల ఫ్యాన్లు, రెమి ఫ్యాన్లు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. క్రాంప్టన్‌తో పాటు ఓరియంట్ కంపెనీకి చెందిన ఫ్యాన్లు, గీజర్లు ఇంకా పలు గృహోపకరణాలు సరసమైన ధరలకే లభ్యమవుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985097444నంబరులో సంప్రదించగలరు.



ఉచిత సర్వీస్ క్యాంపు నిర్వహిస్తున్న సాయిసుధా కార్పొరేషన్ అధినేత సుధాకర్‌రెడ్డి



క్రాంప్టన్ రీజనల్ మేనేజర్‌తో సాయిసుధా కార్పొరేషన్ అధినేత సుధాకర్‌రెడ్డి

నాణ్యమైన వైద్య సేవలకు కేరాఫ్ "నారాయణాద్రి"

రాయలసీమలోనే నాణ్యమైన వైద్య సేవలకు కేంద్రంగా తనదైన ముద్ర వేసుకుని, నిత్యం వందలాది మంది రోగులకు వైద్యసేవలు అందిస్తున్న ఏకైక కార్పొరేట్ ఆసుపత్రిగా నారాయణాద్రికి ప్రత్యేకత ఉంది. తిరుపతి నుంచి రేణిగుంటకు వెళ్లే మార్గమధ్యలో 2014 లో



నారాయణాద్రి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

నారాయణాద్రి హాస్పిటల్స్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ పేరుతో ఆధునిక వసతులతో కూడిన హాస్పిటల్‌ను ప్రముఖ వైద్యులచే ప్రారంభించడం జరిగింది. నారాయణాద్రి ఆసుపత్రి లో చిన్న రోగం నుంచి పెద్ద రోగాల వరకు రోగులందరికి ఒకే చోట అన్ని రకాల వైద్య సేవలను సూపర్ స్పెషాలిటీ తరహాలో అందించడం ఇక్కడ ప్రత్యేకం. ఆసుపత్రిలో అత్యాధునికమైనటువంటి వైద్య సదుపాయాలు ఉండటం వలన నగరాలలోని ఇతర సూపర్ స్పెషాలిటీ హాస్పిట ల్స్‌కు ధీటుగా తక్కువ డబ్బుతో నాణ్యమైన వైద్య సేవలు అందించటం జరుగుతుంది.

తమదైన ప్రత్యేకత :

నారాయణాద్రి హాస్పిటల్ నందు PHILIPS FD 10, Cathlab,MRI, CTScan డిజిటల్, పోర్టబుల్ X-rays, 4D Echo, అల్ట్రాసౌండ్, అత్యాధునికమైన ల్యాబరేటరీ, ICU, NICU వంటివి ఉండటము వలన, పేషంట్ దేని కోసమూ కూడ బయటకు వెళ్ళాల్సిన అవసరము ఉండదు అలాగే అన్ని అత్యాధునికమైన సదుపాయాలు అన్ని జబ్బులకు సంబంధంచిన వైద్యులు ఒకే చోట ఉండటము వలన పేషంట్లకు కాంప్లికేషన్స్ తగ్గుతాయి. అందువలన చిన్న చిన్న కాంప్లికేషన్స్‌కు పేషంట్లను చెన్నైకు, వేలూరుకు, బెంగళూరుకు పంపాల్సిన అవసరము ఉండదు. పేషంట్లకు ఏదైన రెండు మూడు రకాల వైద్యము ఒకేసారి అవసరమైనాకూడ, ఉదాహరణకు గుండె జబ్బు ఉన్న పేషంట్‌కు ఆపరేషన్ అవసరమైన ప్పుడు లేదా స్ట్రోక్(పక్షవాతం)ఉన్న పేషంట్‌కు ఆపరేషన్ అవసరమైనటువంటి పరిస్థితుల్లో కూడ నారాయణాద్రి హాస్పిటల్‌లో పేషంట్‌కు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఆపరేషన్ జరిగిపోతుంది. ఇతర నగరాలలోని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కి దీటుగా అందరికి అందుబాటైన ధరలతో మన నారాయణాద్రి హాస్పిటల్స్ నందు అత్యాధునికమైన వైద్యము లభించును.

వైద్య సేవల ప్రత్యేకత....

రాయలసీమలోనే డిపార్ట్‌మెంట్ ఆఫ్ మదర్‌హుడ్ కలిగిన ఏకైక ఆసుపత్రి నారాయణాద్రి హాస్పిటల్స్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్. ఈ డిపార్ట్‌మెంట్ నందు గర్భిణీ స్త్రీలకు (High risk Pregnancies) మరియు అప్పుడే పుట్టిన పిల్లలకు ప్రత్యేక వైద్యము కలదు. దీంతో పాటు క్యాథ్ ల్యాబ్, ఎంఆర్‌ఐ, సీటీ స్కానింగ్, హై అండ్ 4డి ఎకో, అల్ట్రాసౌండ్, డిజిటల్ ఎక్స్‌రే, 24 గంటలు ఫార్మసీ, లేబొరేటరీ సౌకర్యాలు ఉన్నాయి. అదేవిధంగా కార్డియాలజి విత్ క్యాథ్‌ల్యాబ్ ఫెసిలిటీ, కార్డియోథొరాసిక్ సర్జరీ, న్యూరాలజి, న్యూరో సర్జరీ, జనరల్‌సర్జరీ, ల్యాపరోస్కోపిక్ సర్జరీ, యూరాలజి, డెర్మటాలజి, కాస్మొటాలజి,డెంటల్ అండ్ కాస్మొటిక్ డెంటిస్ట్రరీ, జనరల్ మెడిసిన్, గైనకాలజి, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, పాల్మనాలజి, సైకియాట్రి, ఎమెర్జెన్సీ మెడిసిన్, ఐసియూ అండ్ ఎన్‌ఐసియూ, పాథాలజి, ఫిజియోథెరఫీ, రేడియాలజి, డిపార్టుమెంట్‌లు కలవు.

అందుబాటులో ఇన్సూరెన్స్ సౌకర్యాలు..

ఆసుపత్రిలో 17 రకాల ఇన్స్‌రెన్స్ సేవలు, మరో 7 కార్పొరేట్ సంస్థల గుర్తింపు పొందింది. ముఖ్యంగా రాష్ట్ర ఉద్యోగులకు మెడికల్ రీయింబర్స్‌మెంట్, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ. పేషంట్లకు డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్యసేవ మరియు EHS సౌకర్యము కలదు.

మరిన్ని వివరాలకు 7799771306, 7799810108, 9000146562 నెంబర్లలలో సంప్రదించగలరు

భవిష్యం

మేషం: ఉత్సాహం, పట్టుదలతో ముందుకు సాగుతారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. పనులు విజయవంతంగా పూర్తి. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు అనుకూలం.

వృషభం: సన్నిహితులతో ముఖ్య విషయాలు చర్చిస్తారు. ఆలయాలు సందర్శిస్తారు. పనుల్లో స్వల్ప ఆటంకాలు. వ్యాపారాలు కొద్దిపాటి లాభాలు. ఉద్యోగులకు మార్పులు ఉండవచ్చు.

మిథునం: బంధువుల కలయిక. విందువినోదాలు. పనుల్లో పురోగతి. ఆధ్యాత్మిక చింతన. వాహనయోగం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు ప్రోత్సాహం.



కర్కాటకం: శ్రమకు ఫలితం కాస్త కనిపిస్తుంది. పనుల్లో జాప్యం. ఆర్థిక పరిస్థితి మందగిస్తుంది. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

సింహం: దూరపు బంధువుల కలయిక. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. వ్యవహారాలలో విజయం. వ్యాపార, ఉద్యోగాలలో ముందడుగు వేస్తారు.

కన్య: అనుకున్న పనుల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. ఒక సమాచారం ఊరటనిస్తుంది. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

తుల: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. పనులు నెమ్మదిగా సాగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

వృశ్చికం: కుటుంబసమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. పనులు నిదానంగా సాగుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు స్వల్పంగా లాభిస్తాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

ధనుస్సు: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పలుకుబడి పెరుగుతుంది. బంధువులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటాయి.

మకరం: శుభకార్యాలకు హాజరవుతారు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. వృత్తి, వ్యాపారాలు అనుకూలిస్తాయి.

కుంభం: రాబడి కన్నా ఖర్చులు అధికం. పనులు నిదానంగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో వివాదాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

మీనం: మిత్రులతో మాటపట్టింపులు. ధన వ్యయం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు.

– సింహంభట్ల సుబ్బారావు



కొత్త ఏడాది సరికొత్త ఆశయాలతో ముందుకు సాగనున్నట్లు జిల్లా అధికారులు, పాలకులు తెలిపారు. జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. – చిత్తూరు కలెక్టరేట్

అవినీతి రహిత జిల్లానే ఆశయం



జిల్లా ప్రజలందరికీ 2018 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంపదలు, సంతోషాలతో, మంచి వర్షాలు, పాడి పంటలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ నూతన సంవత్సరంలో అవినీతి రహిత జిల్లాగా చిత్తూరును తీర్చిదిద్దడమే నా లక్ష్యం. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాల లబ్ధిని అర్హులైన నిరుపేదలకు అందించి, ప్రతి గ్రామాన్ని ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దేందుకు యత్నిస్తాను. ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టి, ప్రజల్లో యంత్రాంగంపై మరింత నమ్మకాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకుంటాం.

– పీఎస్.ప్రదుమ్న, జిల్లా కలెక్టర్


జిల్లాను సుందరంగా తీర్చిదిద్దుతాం..



జిల్లావాసులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది ప్రతి నిరుపేద కుటుంబానికీ రేషన్ కార్డు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. పక్కాగృహాలు స్థలాలు లేని వారిని గుర్తించి ఇంటి పట్టాలు ఇచ్చేందుకు ఇప్పటికే చర్యలు ముమ్మరం చేశాం. గత ఏడాది పెండింగ్‌లో ఉన్న డాటెడ్ ల్యాండ్స్ రెన్యూవల్స్ పూర్తి చేసేందుకు పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టాం. జిల్లాలోని అన్ని జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా 4లేన్లు, 6లేన్లు పనులను వేగవంతం చేస్తాం.

– గిరీషా, జిల్లా జాయింట్ కలెక్టర్

కొండ మీద క్యూలు కనిపించవు



తిరుమల: కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి దర్శనం కోసం లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. గంటల తరబడి క్యూలో వేచివుండే పరిస్థితి ఉందంటూ ఇన్నాళ్లూ భక్తులు ఇబ్బంది పడేవారు. ఆ విధానంలో సమూల మార్పులు తీసుకొచ్చాం. టైంస్లాట్ విధానాన్ని రూ.300 టికెట్లు, కాలిబాట దర్శనంలో విజయవంతంగా నడుస్తోంది. సర్వదర్శనంలోనూ ప్రయోగాత్మకంగా పరిశీలించాం. సక్సెస్ అయ్యింది. ఈ విధానాన్ని పటిష్టం చేయాలన్న ఆలోచనలో ఉన్నాం. – అనీల్‌కుమార్ సింఘాల్, ఈఓ, టీటీడీ

సామ్యాన్య భక్తులకే పెద్దపీట



తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వచ్చే సామ్యాన్య భక్తులకే పెద్దపీట వేస్తాం. ప్రస్తుతం టీటీడీ ఇదే ఆశయంతో పని చేస్తోంది. రోజూ వచ్చే భక్తుల్లో 90 శాతం పైగా సామాన్యులే ఉంటున్నారు. వీరికి తిరుమలలో బస, స్వామి దర్శనంతోపాటు అన్న ప్రసాదాల వితరణ ఇతర సదుపాయాలన్నీ కల్పించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. కొత్త సంవత్సరంలో కూడా మరిన్ని సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

– కేఎస్. శ్రీనివాసరాజు, తిరుమల జేఈఓ, టీటీడీ

పాడి పంటలతో వర్ధిల్లాలి



జిల్లాలోని రైతులు, అన్ని రంగాల ప్రజలకు 2018 నూతన సంవత్సరంలో సకల శుభాలు జరగాలి. వర్షాలు బాగా కురిసి, పాడి పంటలతో వర్ధిల్లాలి. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. ప్రభుత్వ బడులను బలోపేతం చేసి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటాం. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెరుగైన సేవలు అందించి, మంచి విద్యతో ఉన్నత స్థానానికి ఎదిగేలా చేయడమే ధ్యేయం. – చంద్రమౌళి, జేసీ–2

జిల్లా మొదటి స్థానంలో నిలవాలి



చిత్తూరు ఎడ్యుకేషన్: 2018వ సంవత్సరంలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రంలో మనజిల్లా మొదటి స్థానంలో నిలవాలని కోరుకుంటున్నాను. నూతన సంవత్సరంలో ప్రభుత్వ బడులను మరింత అభివృద్ధి చేసేందుకు యత్నిస్తాం. విద్యా ప్రమాణాలను పెంచేందుకు సరికొత్త ప్రణాళికలను అమలు చేయబోతున్నాం. కొత్త సంవత్సరంలో ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచుతాం.

– పాండురంగస్వామి, డీఈఓ

యువత ఆలోచనల్లో మార్పు తీసుకొస్తాం..



రోడ్డు ప్రమాదాల నుంచి చోరీల వరకు అన్నిరకాల నేరాలను ఈసారి తగ్గిస్తాం. ప్రధానంగా యువత ఆలోచనా తీరులో మార్పు తీసుకురావడానికి ప్లాన్ చేశాం. ఇది సక్సెస్ అవుతుందని నమ్ముతున్నాం. మహిళలపై జరుగుతున్న నేరాలు, రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కమ్యూనిటీ పోలీసింగ్ 50 వేలకు చేరుకోవాల్సి ఉంది. లాక్డ్‌హౌస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను మండల కేంద్రాలకు విస్తరిస్తాం. – ఎస్‌వి.రాజశేఖర్‌బాబు, ఎస్పీ, చిత్తూరు

ప్రజారోగ్యం కోసం ప్రత్యేక చర్యలు



కొత్త సంవత్సరం కొత్త ప్రణాళికలతో ముందుకెళ్లాలని భావిస్తున్నాం. ప్రధానంగా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రజారోగ్యం కాపాడటానికి క్షేత్రస్థాయిలో సిబ్బందిని పటిష్టం చేస్తున్నాం. వందశాతం పిల్లలకు టీకాలు వేయాల్సి ఉంది. సీజనల్ వ్యాధులు, వైరల్ జ్వరాలపై అన్ని శాఖలతో కలిసి సమన్వయంగా పనిచేస్తాం. మాత శిశు మరణాల సంఖ్య ప్రతీ సారి మమ్మల్ని కంటతడి పెట్టిస్తోంది. దీన్ని జీరోకు తీసుకురావాలని చూస్తున్నాం.

– డాక్టర్ ఎస్.విజయగౌరి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి

కొత్త ఏడాదిలో స్మార్ట్ పరుగులు



తిరుపతి తుడా: అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. కొత్త ఏడాదిలో స్మార్ట్ సిటీ అభివృద్ధి పరుగులు పెట్టిస్తాం. ఇందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్వచ్ఛత, విద్య, ఆరోగ్యానికి సంబంధించి స్మార్ట్‌లో తొలి ప్రధాన్యత ఇస్తున్నాం. ఇందులో భాగంగానే చెత్త తరలింపుకు అవసరమయ్యే ఈ– రిక్షాలను కొనుగోలు చేస్తున్నాం. జనవరి కల్లా వీటిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నాం. రూ. 196 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయి. కొత్త ఏడాదిలో మరో రూ. 200 కోట్లు విడుదల కానున్నాయి. – హరికిరణ్, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్

క్వాలిటీ పోలీసింగ్ లక్ష్యం



తిరుపతి క్రైం: అర్బన్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. కొత్తఏడాదిలో క్వాలిటీ పోలీసింగ్ లక్ష్యంగా ముందుకెళ్తాం. నగరంలో ఎంతోకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ చిక్కుముడిని కొంచెం కొంచెంగా క్రమబద్ధీకరిస్తాం. అవసరమైన ప్రాంతాల్లో సిగ్నల్స్, వన్‌వేలు పెంచడం, అవసరంలేని ప్రాంతాల్లో తగ్గించడం చేస్తాం. నిరంతరం రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

– అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మొహంతి

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఢిల్లీ, వాయవ్య భారతదేశం, ఉత్తరప్రదేశ్, బిహార్, ఉత్తర మధ్యప్రదేశ్, ఉత్తర జార్ఖండ్, అస్సాంలలో దట్టమైన పొగమంచు ఆవరించి ఉంటుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు వర్షాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా తీరప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. పశ్చిమ హరియాణా, ఉత్తర రాజస్తాన్‌లో చలిగాలులు వీచే అవకాశం ఉంది.

చిత్తూరు వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

33.2 52°/18.4 52°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	23.9	06.4
కోల్‌కతా	27.2	15.3
బెంగళూరు	26.8	16.1
ముంబై	31.7	16.3
చెన్నై	30.5	22.4

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	33.7/20.9	తాడేపల్లిగూడెం	30.8/19.7
గుంటూరు	32.2/14.2	కర్నూలు	30.8/16.8
ఖమ్మం	31.8/11.0	హైదరాబాద్	30.8/12.0
చిత్తూరు	31.5/18.5	రంగారెడ్డి	30.8/12.0
తిరుపతి	31.5/18.5	కడప	30.7/17.5
విజయవాడ	31.5/18.5	విశాఖపట్నం	30.6/21.8
నెల్లూరు	31.4/22.0	నిజామాబాద్	30.5/13.9
మెదక్	31.2/09.7	ఆదిలాబాద్	30.4/05.7
అనంతపురం	31.1/16.2	కాకినాడ	30.0/19.4
మహబూబ్‌నగర్	31.1/15.0	వరంగల్	29.7/13.5
కరీంనగర్	31.0/12.0	నల్లగొండ	29.1/13.6
ఏలూరు	30.8/19.7	శ్రీకాకుళం	27.9/15.5
రాజమండ్రి	30.8/19.7	విజయనగరం	27.9/15.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.30 జనపథం
ఉ.11.30 న్యూస్ ఫీచర్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అమ్మోరు తల్లి
ఉ.09.30 ఉలవచారు బిర్యాని
మ.12.00 గ్యాంగ్ లీడర్
మ.03.00 చెప్పవే చిరుగాలి
రా.09.00 తుఫాన్




మూవీస్ నౌ
ఉ.09.45 మినియన్స్
ఉ.11.30 జురాసిక్ పార్క్
మ.01.30 ద జంగిల్ బుక్
మ.03.20 స్పెక్టే
రా.09.00 ద రివెనెంట్




హెచ్‌బీవో
ఉ.06.00 ట్రెసర్స్
ఉ.07.27 స్టోర్క్స్
ఉ.10.53 సూసైడ్ స్క్వాడ్
సా.06.59 మీట్ ద ఫాకర్స్
రా.09.00 మ్యాన్ ఆఫ్ స్టీల్



స్టార్ మూవీస్
ఉ.06.32 జూమ్
ఉ.08.13 ద క్రూడ్స్
ఉ.11.36 డాక్టర్ స్ట్రేంజ్
మ.01.46 ఫైండింగ్ డోరీ
రా.09.00 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 ఆనంద్
ఉ.09.00 డాన్
మ.12.00 ఖుషి
సా.06.00 భలే భలే మగాడివోయ్
రా.09.00 మాస్



జీ సినిమా
ఉ.07.30 కొరియర్ బాయ్ కళ్యాణ్
మ.12.02 ఫిర్ హెరా ఫేరీ
మ.03.20 వివాహ్
రా.09.00 బాఘీ
రా.11.49 ఆర్య: ఏక్ దీవానా

నగరానికి నూతన శోభ

కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలికిన చిత్తూరు వాసులు



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తయారు చేసిన కేక్



అమ్మకానికి ఉంచిన పుష్పగుచ్చాలు

చిత్తూరు (కల్చరల్): చిత్తూరు నగరం నూతన శోభను సంతరించుకుంది. కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆలయాలను విద్యుదీపాలంకరణతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. సోమవారం వేకువ జామున నుంచే ఆలయంలోని స్వామి వారికి అభిషేకాలు, పూజలు మొదలు కానున్నాయి. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. అలాగే పలు చర్చిల్లో కూడా ప్రత్యేక ప్రార్థనలు జరగనున్నాయి. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని బేకరీ నిర్వాహకులు పలు వెరైటీల కేక్‌లను తయారు చేశారు. వీటితో పాటు పుష్పగుచ్ఛాలను అమ్మకానికి ఉంచారు. వాటిని కొనుగోలు చేయడంలో ప్రజలు బిజీబిజీగా కనిపించారు. దుకాణాలు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. యువత పెద్దఎత్తున రోడ్లపై కేరింతలు కొడుతూ సందడి చేశారు.





డయాలసిస్..!

- గాల్లో దీపంలా రోగుల ప్రాణాలు
- స్విమ్స్ నెఫ్రోప్లస్‌లో టెక్నీషియన్ల కొరత
- అధికారుల పర్యవేక్షణ లేక రోగులకు తప్పని అవస్థలు
- పట్టించుకోని స్విమ్స్ యాజమాన్యం

దేశంలోనే అతిపెద్ద డయాలసిస్ విభాగం నడుపుతున్న స్విమ్స్‌లో రోగులకందించే సేవల్లో మాత్రం నిర్లక్ష్యం తాండవిస్తోంది. స్విమ్స్ యాజమాన్యం ఈ విభాగాన్ని ప్రైవేటు సంస్థకు అప్పగించి చేతులు దులుపేసుకుంది. ఆ ప్రైవేటు సంస్థ డయాలసిస్ రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతోంది. అవసరమైన టెక్నీషియన్లను కూడా నియమించుకోకుండా నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. దీన్ని కూడా స్విమ్స్ యాజమాన్యం చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండడం శోచనీయం.

కిడ్నీ రోగులకు శాపం

డయాలసిస్ సమయంలో టెక్నీషియన్ల పర్యవేక్షణ లేకపోవడంతో తరచూ రోగులు అనారోగ్యం బారిన పడుతున్నారు. కొందరు తీవ్ర అనారోగ్యం బారిన పడి మృతి చెందిన సంఘటనలు వెలుగు చూశాయి. రక్త శుద్ధి సమయంలో టెక్నీషియన్లు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా రోగి శరీరంలో ఏర్పాటు చేసిన ఫిస్టులా పాడయ్యే ప్రమాదం ఉంది. రక్తంలో గాలిబుడగలు ఏర్పడినప్పుడు టెక్నీషియన్ సకాలంలో గుర్తించి వాటిని తొలగించాలి. అయితే డయాలసిస్ యూనిట్‌లో టెక్నీషియన్ల కొరత నెలకొనడంతో కిడ్నీ రోగులకు శాపంగా మారింది. డయాలసిస్ సమయంలో రోగుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. ఇకనైనా స్విమ్స్ యాజమాన్యం కిడ్నీ రోగుల అవస్థలు అర్థం చేసుకుని నెఫ్రోప్లస్ యూనిట్‌లో టెక్నీషియన్ల నియామకం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నెఫ్రోప్లస్‌లో టెక్నీషియన్ల కొరతపై స్విమ్స్ నెఫ్రోప్లస్ అడిషనల్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మిని వివరణ కోరగా తన పరిధిలో లేదని, స్విమ్స్ ఉన్నతాధికారులు అనుమతి లేకుండా తాను మాట్లాడకూడదంటూ సమాధానం దాటవేశారు.

తిరుపతి (అలిపిరి) :

స్విమ్స్‌లో డయాలసిస్ రోగుల ప్రాణాలు గాలిలో దీపంలా మారాయి. నెఫ్రోప్లస్ నిర్వహిస్తున్న 60 పడకల డయాలసిస్ యూనిట్ సేవలు అస్తవ్యస్తంగా మారాయి. రక్తశుద్ధి సమయంలో రెండు పడకలకు ఒక టెక్నీషియన్ పర్యవేక్షించాలి. స్విమ్స్ నెఫ్రోప్లస్‌లో మాత్రం 20 పడకలకు ఇద్దరు టెక్నీషియన్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో డయాలసిస్ సమయంలో మిషన్ల పనితీరు, రోగులపై టెక్నీషియన్లు పర్యవేక్షణ లేకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. అత్యంత ప్రతిష్టాత్మక సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో దీనిపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆశ్చర్యం కలిగించే విషయం.

అతిపెద్ద డయాలసిస్ విభాగం ఇదే

ఇండియాలోనే అతి పెద్ద డయాలసిస్ విభాగాన్ని నడుపుతున్న ప్రైవేట్ సంస్థ నెఫ్రోప్లస్. కిడ్నీ రోగుల కోసం స్విమ్స్‌లో అత్యాధునిక డయాలసిస్ యూనిట్‌ను నెఫ్రోప్లస్ నిర్వహిస్తోంది. 60పడకల్లో నిత్యం కిడ్నీ రోగులకు సేవలందిస్తున్నారు. స్విమ్స్‌లో 350 మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారు. రక్త శుద్ధి సమయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలి. రెండు పడకలకు ఒక టెక్నీషియన్ నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలి. రోగికి చిన్నపాటి సమస్య ఎదురైనా తక్షణం పరిష్కరించే వీలుంటుంది. అయితే స్విమ్స్ నెఫ్రోప్లస్‌లో టెక్నీషియన్ల కొరతతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



> తిరుపతికి చెందిన ఎం.రాజు సోమవారం స్విమ్స్ నెఫ్రోప్లస్‌లో డయాలసిస్ కోసం వచ్చాడు. టెక్నీషియన్ డయాలసిస్ మిషన్‌తో రక్తశుద్ధిని ప్రారంభించాడు. డయాలసిస్ చివర్లో మిషన్ నుంచి సుమారు అరలీటరు రక్తం నేలపై కారిపోయింది. పేషెంట్ చెబితే గానీ ఆ విషయం టెక్నీషియన్ కు తెలియనేలేదు. డయాలసిస్ తరువాత కోలుకోవడానికి అతనికి రెండు రోజులు పట్టింది.

20 పడకలకు ఇద్దరే టెక్నీషియన్లు

స్విమ్స్ నెఫ్రోప్లస్ 60 పడకలు ఉంటే టెక్నీషియన్లు కేవలం ఆరుగురు మాత్రమే ఉన్నారు. రెండు పడకలకు ఒక టెక్నీషియన్ అవసరమైతే 20 పడకలకు ఇద్దరు టెక్నీషియన్లు విధులు నిర్వహిస్తున్నారు. ఆరు నెలల్లో ఆరుగురు టెక్నీషియన్లు ఉద్యోగం వదిలి వెళ్లిపోయారు. వారి స్థానాన్ని భర్తీ చేయడానికి నెఫ్రోప్లస్ సంస్థ ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడంతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. ఇప్పటి వరకు నెఫ్రోప్లస్ నిర్వహణ తీరుపై నెఫ్రాలజీ విభాగం స్విమ్స్ ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి. నెఫ్రోప్లస్ సంస్థ డయాలసిస్ యూనిట్ నిర్వహణ అధ్వానంగా మారడంతో విమర్శలు వెల్లువెత్తాయి.

చంద్రన్న ప్రజాచైతన్య రథయాత్ర ప్రారంభం

తిరుపతి తుడా : తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆదివారం చంద్రన్న ప్రజా చైతన్య రథయాత్రను ప్రారంభించారు. అలిపిరి శ్రీవారి పాదాల మండపం వద్ద ఆదివారం ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టౌన్‌క్లబ్ కూడలి వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు పులివర్తి నాని, ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సత్యప్రభ, ఎమ్మెల్సీలు దొరబాబు ప్రజా చైతన్య రథయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.



రథయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు

మహిళల జీవితాల్లో వెలుగునింపిన సావిత్రిపూలే



అవార్డులు పొందిన ఉపాధ్యాయులు

యూనివర్సిటీక్యాంపస్: తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయిన సావిత్రి బాయి పూలే మహిళల జీవితాల్లో వెలుగు నింపారని పద్మావతి డిగ్రీ కళాశాల విశ్రాంత అధ్యాపకురాలు ప్రేమావతి పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఆదివారం సావిత్రి బాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మహిళా వర్సిటీకి చెందిన 12మందికి అవార్డులు అందజేశారు. విద్యాపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రేమావతి మాట్లాడుతూ మహిళలు సావిత్రిబాయ్ పూలేను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అధ్యక్షత వహించిన బి.క్రిష్ణారెడ్డి, విద్యాపరిరక్షణ సమితి వ్యవస్థాపకుడు వేడియం భాస్కర్, శ్రీరాములు మాట్లాడారు.

మద్యం షాపును తొలగించాలి

తిరుచానూరు : తనపల్లి రోడ్డులోని రఘునాథ్ రిసార్ట్స్ పక్కనే ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని ఆదివారం సాయంత్రం మహిళలు, స్థానికులు ధర్నా చేశారు. అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు ధర్నా వీడబోమని రోడ్డుపై బైఠాయించారు. వారు మాట్లాడుతూ దాదాపు 300కుటుంబాలు వరకు నివాసముంటున్నామని, ఉన్నట్టుండి మద్యం షాపును ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకుని షాపును తొలగించాలని డిమాండ్ చేశారు. ఇంతలో అక్కడికి చేరుకున్న తిరుచానూరు పోలీసులతో స్థానికులు వాగ్వివాదానికి దిగారు. సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామి ఇవ్వడంతో ధర్నా విరమించారు. స్థానికుల ఆందోళనతో మద్యం షాపుకు తాళం వేశారు. దీనిపై ఎక్సైజ్ శాఖ తిరుపతి రూరల్ సీఐ రామచంద్రను వివరణ కోరగా, నిబంధనల మేరకు అనుమతి ఇచ్చామని, స్థానికులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మద్యం షాపు నిర్వాహకులతో వాగ్వాదానికి దిగిన మహిళలు

కొత్త ఏడాదిలో రుయా అభివృద్ధి



డాక్టర్ సిద్ధానాయక్

తిరుపతి (అలిపిరి) : కొత్త ఏడాదిలో శ్రీ వేంకటేశ్వర రామ్‌నారాయణ రుయా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.సిద్ధానాయక్ పేర్కొన్నారు. 2017లో రుయాలో కొత్త రోడ్లు ఏర్పాటు, సిటీ స్కానింగ్ వ్యవస్థ, నెఫ్రోప్లస్, ఆర్థో విభాగంలో రీప్లేస్‌మెంట్ వంటి ఉన్నతమైన పనులు చేపట్టామన్నారు. కొత్త ఏడాదిలో పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌తో పాటు విభాగాల అభివృద్ధికి విధి విధానాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రుయా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

28న స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్

యూనివర్సిటీక్యాంపస్: ఈనెల 28న స్టాటిస్టిక్స్ ఒలంపియాడ్ నిర్వహిస్తున్నట్లు కే3 కన్సెల్టెన్సీ నిర్వాహకులు కార్తికేయన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 9, 10 తరగతులు, ఇంటర్ విద్యార్థుల్లో గణిత, సాంఘిక శాస్త్రాల్లో ప్రతిభ పెంచేందుకు ఈ ఒలంపియాడ్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 9,10 తరగతుల వారికి జూనియర్ స్థాయిలో, ఇంటర్ వారికి సీనియర్ స్థాయిలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి కల్గిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలను www.crraoimscs.org వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని తెలిపారు.

చెత్త నియంత్రణతోనే స్వచ్ఛత



అవగాహన కల్పిస్తున్న నాయకులు, అధికారులు

తిరుపతి తుడా : ప్రతి ఒక్కరూ చెత్తను పూర్తి స్థాయిలో నియంత్రిస్తేనే స్వచ్ఛ తిరుపతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా చైర్మన్ నరసింహయాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం పల్లెవీధిలో తడి, పొడి చెత్త అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ పోటీల్లో తిరుపతిని అగ్రస్థానంలో నిలపాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

అడుగడుగునా ఆత్మీయతే

- రాజన్న బిడ్డకు నీరాజనం
- జాతరలా సాగిన ప్రజా సంకల్పయాత్ర

సాక్షి ప్రతినిధి, తిరుపతి :

ఎండనబడి తిరుగుతుండవ్ బిడ్డా.. యాడబడితే ఆడ తినమాకు మరి..ఆరోగ్యం జాగరత నాయనా... ఆరుపదుల వయసు దాటిన అవ్వ సలహా. నువ్వేం బేజారవ్వొద్దు నాయనా.. ఈ సారి నువ్వే గెలుస్తావ్.. ఉద్యోగస్తులంతా నీ వెంటే ఉన్నారు ..

– రిటైర్డ్ టీచర్ సుశీలమ్మ దీవెన

అన్నా.. ఈసారి నిన్ను గెలిపించుకు తీరతాం. నువ్వు సీఎం అయితేనే రాష్ట్రం బాగు పడుద్ది..

– తమ్ముడు మునిరాజప్ప ఆశాభావం

.. వీరందరిదీ ఒకటే ఆకాంక్ష. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం కావాలని. ఆదివారం తంబళ్లపల్లె మండలంలో జరిగిన ప్రజా సంకల్పయాత్రలో అభిమానుల ఆత్మీయత, అనురాగాలు వైఎస్ జగన్‌ను కట్టిపడేశాయి.

పాదయాత్ర సాగిందిలా..

ఉదయం 8 గంటకు మూలపల్లెక్రాస్ నుంచి పాదయాత్ర ప్రారంభానికి ముందే పార్టీ నేతలు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ విజయసాయిరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌తో మాట్లాడారు. ఆదివారం నాటి పాదయాత్రకు వెళ్లాల్సిన గ్రామాల గురించి వివరించారు. యాత్ర ప్రారంభం కాగానే కస్తూర్బా బాలికా విద్యాలయం టీచర్లు రాణి, స్వర్ణలత జగన్‌ను కలిసి ఉద్యోగాల క్రమబద్ధీకరణ, వేతనాల పెంపుపై వినతిపత్రం అందించారు. డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధులు గుంటి వేణుగోపాల్, హరికృష్ణ తమకు ఎదురవుతున్న ఇక్కట్లను వివరించారు. ఎర్రసానివారిపల్లెకు చేరుకోగానే వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రసాదరెడ్డి రెండేళ్లుగా ఎదురవుతున్న ఇక్కట్లను వివరించారు. ఎర్రసానిపల్లె శివారులో ఎదురుచూస్తున్న టమాట రైతులు రామకృష్ణ, శంకర్, సురేందర్‌రెడ్డిని పలకరించేందుకు టమాట పొలాల్లోకి జగన్ వెళ్లారు. అక్కడి నుంచి ఎద్దులవారిపల్లె చేరుకున్న వైఎస్ జగన్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన జెండాను ఆవిష్కరించారు. ఇదే గ్రామంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, సుందరంగా అలంకరించిన ఇంట్లో జగన్ రాక కోసం మహిళలు ఎదురు చూశారు. కే రామిగానివారిపల్లెలో రోడ్డు పక్కనున్న వికలాంగునికి ధైర్యం చెప్పి ముందుకు సాగిన వైఎస్ జగన్‌కు రేణుమాకులపల్లె దగ్గర పీలేరు, కలకడ, మదనపల్లె ప్రాంతాలకు చెందిన సంఘమిత్రలు ఎదురయ్యారు. ఇదే గ్రామంలో పింఛను రాక ఇక్కట్లు పడుతున్న జబ్బార్‌సాహెబ్‌ను జగన్ పలకరించారు. పక్కనే కదల్లేని స్థితిలో ఉన్న మెహర్‌బాషాకు ధైర్యం చెప్పారు.

భారతీయ అంబేడ్కర్ సేన ప్రతినిధులు అందజేసిన వినతిపత్రాన్ని పరిశీలించారు. విశాఖ జిల్లా అరకు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టి ఫాల్గుణ ప్రత్యేకంగా తయారు చేయించిన న్యూ ఇయర్ కేలండర్‌ను వైఎస్ జగన్ ఆవిష్కరించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు తిమ్మయ్యగారిపల్లెలో భోజన విరామం తీసుకున్న పార్టీ నాయకులు తిరిగి 3 గంటలకు మొదలుపెట్టి 6 గంటలకు ముదివేడులో ముగించారు.



జగన్‌మోహన్ రెడ్డితో ఎంపీ మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ద్వారకనాథరెడ్డి

పాదయాత్రలో నాయకులు

పాదయాత్రలో ఎంపీలు విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథరెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాపకుమార్‌రెడ్డి, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి, పార్టీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీఎస్ నాగిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు ఆదికేశవులురెడ్డి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రీదేవి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు హరిప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ సేవాదళ్ చెన్నై కమిటీ కార్యదర్శి శ్రీదేవిరెడ్డి, పలమనేరు కో–ఆర్డినేటర్లు రాకేష్‌రెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ రెడ్డెమ్మ, పార్టీ ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు హనుమంతనాయక్, సత్యవేడు కో–ఆర్డినేటర్ ఆదిమూలం, గుంటూరు యువజన విభాగం నేత చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూల వర్షం



వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తుంటే పల్లె ప్రజలు రహదారులను పూలబాటలుగా మార్చేస్తున్నారు. ఎర్రసానిపల్లె, ఎద్దులవారిపల్లె, కన్నెమడుగు, కే.రామిగానివారిపల్లె, రేణుమాకులపల్లె క్రాస్, తిమ్మయ్యగారిపల్లె, ముదివేడుల్లో గ్రామస్తులు రహదారులను పూలతో ముంచేశారు. తమ ప్రియతమ నేత జగన్‌మోహన్‌రెడ్డి పూలపై నడవాలని ఆశిస్తూ ఇలా చేశారు. – బి.కొత్తకోట

బ్రహ్మానందం!

జననేతతో సెల్ఫీ దిగి ఓ కుటుంబం మురిసిపోయింది. గండువారిపల్లెకు చెందిన బ్రహ్మానందరెడ్డి భార్య, పిల్లలు జగన్‌తో కలిసి సెల్ఫీ దిగారు. తర్వాత ఆ ఫొటో చూసుకుని సంబరపడ్డారు. తమ అభిమాన నేతతో సెల్ఫీ దిగడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

– బి.కొత్తకోట



జగన్ సైన్యం



వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో వైఎస్సార్‌సీపీ మహిళా కార్యకర్తలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఆదివారం మూలపల్లె క్రాస్ నుంచి ప్రారంభమైన పాదయాత్ర ముదివేడు వద్ద ముగిసే వరకు వీరు సైన్యంలా సాగుతూ కన్పించారు. పార్టీ పతాకాన్ని భుజంపై మోస్తూ అంకితభావాన్ని చాటుకున్నారు.

–బి.కొత్తకోట

పింఛన్ రాలేదు సామీ!



నాకు 90 ఏళ్లు. నడవ లేను. పింఛన్ కోసం అర్జీలిచ్చినా ఎవ్వరూ కరుణించలేదు. మంచానికే పరిమితమైనా'నంటూ రెండు చేతులకు ఊతంగా కట్టెలతో నడుచుకుంటూ వచ్చి తన దీన స్థితిని వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి తెలియజేశారు పరదేశిపల్లెకు చెందిన సుమిత్రమ్మ. తన భర్త వెంకటరమణారెడ్డికి కూడా పింఛన్ ఇవ్వకుండా వేధిస్తున్నారని వాపోయారు.

– చిత్తూరు, సాక్షి

‘ఆశ’లేకుండా పోతోంది!

‘అన్నా.. ఆశా వర్కర్ల ఆయుష్షును ఈ ప్రభుత్వం తీసేస్తా ఉండాది. జీతాలకాడికి వచ్చేసరికి ముఖం చాటేస్తా ఉండాది. నెలకు రూ.1,200 వస్తా ఉండాది. ఎలా బతికేది..?’ అంటూ కుక్కరాజుపల్లెకు చెందిన అమరావతి వైఎస్.జగన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ముదివేడు క్రాస్ వద్ద జగన్‌ను కలిసిన తన గోడు వెళ్లబోసుకున్నారు.

– చిత్తూరు అర్బన్



డీఎస్సీలో వెయిటేజీ కోసం..



కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధనా సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా పోయిందంటూ స్వర్ణలత అనే దివ్యాంగురాలితో పాటు రాణి మరికొందరు మహిళలు వైఎస్.జగన్‌కు నివేదించారు. తంబళ్లపల్లెలోని మూలపల్లెక్రాస్ వద్ద వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందచేశారు. 2005 నుంచి సర్వశిక్షా అభియాన్‌లో రూ.2,500 వేతనంతో పనిచేస్తున్నామన్నారు. అలాంటి తమకు డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలని కోరారు. డీఎస్సీలో ఆర్థో విభాగంలో ఉన్న దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని విన్నవించారు.

– చిత్తూరు అర్బన్

సంకల్ప దివి‘టీ’!



ఆయన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వీరాభిమాని. ఆయన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర దిగ్విజయంగా సాగుతుండడంతో కన్నెమడుగు పంచాయతీ లక్ష్మీపురానికి చెందిన టీ వ్యాపారి రామకృష్ణ తన ఇంట పండగ చేసుకున్నాడు. వైఎస్సార్ చిత్రపటానికి ప్రత్యేక అలంకరణలు చేపట్టి హారతులు పట్టారు. 101 కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ప్రజాసంకల్పయాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు.

– తంబళ్లపల్లె

‘రెండు’వేల కళ్లతో..!



నాకు ఎవరూ లేరు. నెలనెలా వచ్చే వెయ్యి రూపాయల పింఛనే దిక్కు. అది ఏ మూలకు సరిపోతోంది..?. జగన్ సామీ వస్తే పింఛను రెండు వేలు చేస్తాడంట. ఆ సామి రావాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటున్నా..’ అంటూ తంబళ్లపల్లె మండలం కే రామిగానివారిపల్లెకు చెందిన కృష్ణమ్మ(70) ఆశాభావం వ్యక్తం చేశారు. రాజన్నబిడ్డను చూసిపోదామని వచ్చినట్లు ఆమె తెలిపారు.

– పలమనేరు

సర్వరక్షణ మీరే!



భయ్యా.. తుమ్‌కో సీఎం కర్‌నేకే లియే మే అల్లాసే దువా కర్ దియా (అన్నా.. మీరు సీఎం కావాలని అల్లా వద్ద ప్రార్థనలు చేశా).. అంటూ పెద్దమండ్యానికి చెందిన అమీర్‌బాషా వైఎస్.జగన్ చేతికి సర్వరక్షణ కంకణాన్ని కట్టారు. దఫేదార్‌గా పనిచేస్తూ రిటైర్ అయిన తాను అజ్మీర్‌కు వెళ్లి జగన్ మోహన్‌రెడ్డి సీఎం కావాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు పేర్కొన్నారు.

– చిత్తూరు అర్బన్

ఆ వైద్యసేవ ఎందుకు?



భర్త ఫొటో చూపిస్తూ..

రెండు కిడ్నీలు చెడిపోయిన భర్త ఆర్.మల్లికార్జునను కాపాడుకునేందుకు ఆస్పత్రికి వెళ్తే ఎన్టీఆర్ వైద్యసేవ (ఆరోగ్యశ్రీ) అక్కరకు రాలేదని తంబళ్లపల్లె మండలం రేణిమాకులపల్లె పంచాయతీకి చెంది న ఆర్.మంజుల ఆవేదన వ్యక్తం చేసింది. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సందర్భంగా ఆమె తన దీన గాథను తెలియజేసింది. భర్త రెండు కిడ్నీలు బాగుచేసుకోవడానికి ఉన్న వంద గొర్రెలమ్మినా ఫలితం లేకుండాపోయిందని వాపోయింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లగా అక్కడి వైద్యులు ఆపరేషన్‌కు రూ.10 లక్షలు అవుతుందని, అయితే ఇక్కడ ఎన్టీఆర్ వైద్యసేవలు వర్తించవని తిప్పిపంపినట్లు జగన్‌కు వివరించింది. – బి.కొత్తకోట



నవ సంకల్ప

Praja Sankalpa Yaatra



ముదివేడులో జగన్‌మోహన్ రెడ్డితో కలసి పాదయాత్రలో



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డి



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



పం



పాల్గొన్న అభిమానులు





ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..



భవిష్యత్తుకు బాటలు

విరిసి..మురిసి



పూల బాటలో పాదయాత్ర



అన్నకు సమస్యలు వివరిస్తూ..



ఉప్పొంగిన అభిమానం



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె

తెగిపోతున్న పోగు బంధం



వ్యవసాయం తర్వాత రెండో ప్రాధాన్యత కల్గిన చేనేత రంగం నిర్వీర్యమవుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో చేనేత కార్మికులకు కనీస న్యాయం జరగడం లేదు. మగ్గాన్నే నమ్ముకున్న నేతన్నల బతుకు దుర్భరంగా మారుతోంది. చేనేత సహకార సంఘాలకు ప్రభుత్వ ప్రోత్సాహకం లేకపోవడం.. సంక్షేమ పథకాలు, రాయితీలను దళారులు, నకిలీ చేనేత సహకార సంఘాలు దిగమింగుతుండటం లాంటి కారణాలతో ఈ రంగం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతోంది. ఆదుకోవాల్సిన ప్రభుత్వం మొండిచేయి చూపుతుండటంతో.. తాము నేసే చీరల్లో రంగులు ఉన్నా, తమ జీవితాల్లో మాత్రం వెలుగులు లేవని నేతన్న నైరాశ్యంలో మునిగిపోతున్నాడు. వారసత్వంగా వచ్చిన సంప్రదాయ వృత్తిని కాదనుకుని బతుకుదెరువు కోసం కూలి పనులకు వలసబాట పడుతున్నాడు.

జిల్లాలోని చేనేత కార్మికుల సంఖ్య	చేనేత సహకార సంఘాలు	జిల్లాలో చేనేత పింఛన్ల సంఖ్య	మదనపల్లెలో పట్టురాయితీ పుస్తకాలు
1,22,450 మంది	125	6,604	1920

- మారని చేనే'తల' రాత
- కలగానే మిగిలిన క్లస్టర్ల ఏర్పాటు
- గుదిబండగా మారిన జీఎస్టీ
- అర్హతలున్నా అందని పింఛన్లు
- చేనేతలకు దక్కని ప్రభుత్వ ప్రోత్సాహకాలు

మదనపల్లె: చిత్తూరు జిల్లాలో నారాయణవనం, వరదయ్యపాళెం, శ్రీకాళహస్తి, సత్యవేడు, పుత్తూరు, చిత్తూరు అర్బన్, పలమనేరు, మదనపల్లె, కుప్పం, రొంపిచెర్ల మండలం రంగన్నగారిగడ్డ తదితర ప్రాంతాల్లో చేనేత కార్మికులు జీవనం సాగిస్తున్నారు. మదనపల్లె పట్టణంలోని నీరుగట్టువారిపల్లె చేనేత చీరలకు ప్రసిద్ధి. ఇక్కడి చీరలకు కంచి, బెంగళూరు, చెన్నై, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంది. నీరుగట్టువారిపల్లెలోనే సుమారు 25,000 మంది కార్మికులు మగ్గాలపై ఆధారపడి జీవిస్తున్నారు. ఇందులో 1920మందికి మాత్రమే పట్టురాయితీ పుస్తకాలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, కూలి గిట్టుబాటు కరువవడం, దళారుల దోపిడీతో రోజురోజుకీ కార్మికుల సంఖ్య తగ్గుతోంది. నైపుణ్యమున్న కార్మికులు సైతం మాస్టర్ వీవర్ల కింద పనిచేస్తూ దినసరి కూలికి పనిచేస్తున్నారు.





చేనేతలకు అందని 'సహకారం'

జిల్లాలో 125 చేనేత సహకార సంఘాల ద్వారా కార్మికులకు ఉపాధి లభించేది. ఇప్పుడు పట్టుమని పది సంఘాలు కూడా సరిగ్గా పనిచేయడం లేదు. అవి కూడా మాస్టరు వీవరు ఆర్థిక స్థోమత, రాజకీయ పలుకుబడి, కార్మికులపై ఆధారపడి పనిచేస్తున్నాయి. మూతపడిన చేనేత సహకార సంఘాలను తిరిగి తెరిపించేందుకు చేనేత అధికారులు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదు. వీరికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి సంఘాలను బలోపేతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు సుముఖత చూపడం లేదంటూ కార్మికులు ధర్నాలు చేసిన సందర్భాలు ఉన్నాయి.


దయనీయ స్థితిలో చేనేత కార్మికులు..

ఒకప్పుడు మగ్గాన్ని నమ్ముకుని దర్జాగా బతికిన చేనేతకారులు నేడు దయనీయ స్థితిలో జీవనం సాగిస్తున్నారు. ఒంట్లో శక్తిలేక.. ప్రభుత్వ ప్రోత్సాహకం కరువై.. ఆదుకునే సంఘాలు కానరాక దినసరి కూలీలుగా మారుతున్నారు. నీరుగట్టువారిపల్లె టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నారు. హోటళ్లు, దుకాణాల్లో పనిచేస్తూ పొట్టపోసుకుంటున్నారు. మరికొందరు సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. గతంలో నేతన్నలకు ఆరోగ్యానికి సంబంధించి హెల్త్ కార్డులు ఉండేవి. నేడు ప్రభుత్వం వాటిని మంజూరు చేయలేదు.

కలగానే మిగిలిన క్లస్టర్ల ఏర్పాటు..

సంక్షోభంలో ఉన్న చేనేత పరిశ్రమను పరిరక్షించి, కార్మికులకు నైపుణ్యాలు నేర్పి, మారుతున్న కాలాభిరుచులకు అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు ఉద్దేశించిన క్లస్టర్ల ఏర్పాటు కలగానే మిగిలిపోయింది. చిత్తూరు జిల్లాలో 100 క్లస్టర్లకు దరఖాస్తు చేసుకుంటే, కేవలం మదనపల్లె, శ్రీకాళహస్తికి ఒక్కో క్లస్టర్‌ను మాత్రమే మంజూరు చేశారు. నిధుల లేమితో ఆ రెండూ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు.


మొక్కుబడి పథకాలు.. దళారుల జోక్యం..



చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు మొక్కుబడిగా ఉన్నాయి. అనేక పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నా, ఇందులో ఒకటి కూడా క్షేత్రస్థాయిలో కార్మికులకు ఉపయోగపడుతున్న దాఖలాలు లేవు. చేనేత పరపతి కార్డుల కింద బ్యాంకుల ద్వారా ఎలాంటి పూచీ లేకుండా రుణాలు మంజూరు చేయాల్సి ఉంది. గతేడాది సెప్టెంబర్ 1 నుంచి దీనిని 'ముద్ర' పథకంలో కలిపేశారు. ఇప్పటివరకు ఒక్కరంటే ఒక్క చేనేత కార్మికుడికి రుణం మంజూరు కాలేదు. పట్టు రాయితీ పేరుతో ప్రభుత్వం కార్మికులకు అందజేస్తున్న మొత్తాలు అర్హులైన కార్మికులకు అందడం లేదు. దళారుల జోక్యంతో ప్రతి ప్రభుత్వ పథకం బడా బాబుల జేబుల్లోకి వెళుతోందే తప్ప, అసలైన చేనేతకు మాత్రం చేరడం లేదు. చేనేత సహకార చట్టంలో '11 రకాల నిషేధం' నిబంధనను నిక్కచ్చిగా అమలు చేయాలని చేనేత కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

గుదిబండగా మారిన జీఎస్టీ..

చేనేత రంగానికి జీఎస్టీ పెద్ద గుదిబండగా మారింది. వస్తుసేవా పన్ను కింద ఐదుశాతం పన్ను విధించినందున చేనేత కార్మికులు ఢిల్లీ స్థాయిలో పోరాటం చేస్తున్నారు. చేనేత రంగాన్ని పన్ను నుంచి మినహాయించాలని కోరారు. కేంద్రం కుదరదని తెగేసి చెప్పింది. జరీ కొనుగోలుపై 12 శాతం, రేషంపై 5శాతం, చీరలకు అద్దే రంగులపై 18 శాతం పన్నుల రూపంలో వసూలు చేస్తున్నారు. దీనికితోడు సేల్స్ ట్యాక్స్ అధికారుల దాడులతో చేనేత కార్మికులు, మగ్గాల యజమానులు ఉత్పత్తులు, వ్యాపారాలు తగ్గించేశారు.



అర్హతలున్నా అందని పింఛన్లు..

వృత్తినే నమ్ముకున్న నేతన్న పస్తులతో జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. 45 ఏళ్లకే కంటి చూపు కోల్పోయి దుర్భర జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో 6,604 మందికి మాత్రమే చేనేత పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. ఇంకా చాలామంది దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా మూడేళ్లుగా భరోసా కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా ప్రభుత్వం అరకొరగా మంజూరుచేసింది. అవి కూడా తెలుగు తమ్ముళ్లతో సాన్నిహిత్యం ఉన్న వారికేతప్ప, అర్హులకు అందడం లేదు. ఏళ్ల తరబడి ఎదురుచూపులే మిగిలాయి.



మాటలు తప్ప చేతల్లో ఏమీ చేయడం లేదు..

చేనేతల సంక్షేమంపై టీడీపీ ప్రభుత్వం మాటలు చెప్పడం మినహా ఆచరణ శూన్యం. సిల్క్ రాయితీ రూ.వెయ్యికి పెంచుతూ ముఖ్యమంత్రి ప్రకటన చేసి ఏడాది దాటింది. ప్రతినెలా డబ్బులు ఖాతాలోకి జమచేయాలి. ఏవీ సక్రమంగా జరగడం లేదు.

- భువనేశ్వరి సత్య, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు



నలభై ఏళ్లుగా వృత్తిలో ఉన్నా..

నాకు 16వ ఏట నుంచి చేనేత వృత్తినే జీవనాధారంగా మలచుకున్నా. ప్రస్తుతం నా వయసు 56 ఏళ్లు. చేనేత గుర్తింపు కార్డు ఉంది. పింఛను కోసం దరఖాస్తు చేశాను. ఆన్‌లైన్‌లో కూడా ఉంది. ఇప్పటి వరకు పింఛను మంజూరు కాలేదు.

- సుబ్బరాము, నీరుగట్టువారిపల్లె



బడ్జెట్ కేటాయించాలి..

రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం చేనేత రంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. వృత్తికి రక్షణ, ఉపాధికి అవకాశమివ్వాలి. చేనేతలకు బీమా వసతి కల్పించాలి. రుణాలు మంజూరు చేయడంతో పాటు సహకార సంఘాలను పటిష్టపరచాలి.

- త్యాగరాజు, నీరుగట్టువారిపల్లె

టీటీడీ ఉద్యోగుల సమస్యలు పట్టవా?



తిరుమల-తిరుపతి దేవస్థానాల పరిధిలో ఓ వైపు స్వామివారికి, మరోవైపు వేలాది మంది భక్తులకు నిరంతరం సేవలందించే ఉద్యోగుల సమస్యలు ఎవరికీ పట్టడం లేదు. ఉద్యోగులకు సంక్షేమం చేకూర్చాల్సిన టీటీడీ, సమస్యల పరిష్కారంలో ప్రధాన బాధ్యత వహించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నాయి.

- హెల్త్‌కార్డుల మంజూరులో తీవ్రజాప్యం
- కొలిక్కిరాని ఇళ్లస్థలాల వ్యవహారం
- అమలుకు నోచని సమాన వేతనం

తిరుపతి అర్బన్ :

స్వయం ప్రతిపత్తిగల టీటీడీలోని పాలకుల అశ్రద్ధ, ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా సుమారు 8,800 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 13 వేల మంది కాంట్రాక్ట్/ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కష్టాల జీవనం సాగిస్తున్నారు. టీటీడీలోని పర్మనెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్‌కార్డుల మంజూరు విషయంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వ శాఖలతో సమానంగా విభాగాలున్న టీటీడీలో ఉద్యోగులకు ప్రత్యేక హెల్త్ పాలసీ తీసుకొచ్చి అమలుచేయాలన్న డిమాండ్‌కు ఏళ్ల తరబడి అతీగతీలేకుండా పోతోంది. ఉద్యోగులకు ఇళ్ల స్థలాల మంజూరు విషయం పాలక మండలి సమావేశాల్లో తీర్మానాలకే పరిమితమవుతోంది. దాదాపు 20 ఏళ్లుగా పాలకులు ఈ సమస్యను తీర్చలేకున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, అనుబంధ శాఖల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులు, కార్మికులకు జీఓ 151 ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించినా టీటీడీలో అమలుకాలేదు. ఈ అంశంపై జిల్లాలోని అన్ని కార్మిక సంఘాలు, ఉద్యోగ సంఘాలు అనేక దఫాలు ఆందోళనలు, ఉద్యమాలు నిర్వహించగా, టీటీడీ ఉన్నతాధికారులు సానుకూల ప్రకటనలు చేసి ఉద్యమాలను నిలువరించారే తప్ప చేసిందేమీ లేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్వో(శుద్ధ తాగునీరు) వాటర్ ఇవ్వలేని దుస్థితి

ఉద్యోగులు విధులు నిర్వహించే పరిపాలనా భవనంలోనూ, నివాసాలు ఉండే క్వార్టర్స్‌లోనూ ఆర్వో (శుద్ధ తాగునీరు) వాటర్ లేని దుస్థితి నెలకొంది. పరిపాలనా భవనంలో తాగునీరు అందుబాటులో లేకపోవడంతో ఎక్కువ మంది ఉద్యోగులు ఇళ్ల నుంచి బాటిళ్లలో నీరు తెచ్చుకుని అవస్థలు పడుతున్నారు. క్వార్టర్స్ ప్రాంతాల్లో తాగునీరు లేకపోగా, భద్రత కూడా కరువైందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్వామివారి దర్శనాలకూ ఆంక్షలు

ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు ఏడాదిలో రెండుసార్లు స్వామివారి దర్శనం కల్పించేందుకు కూడా అధికారులు ఎన్నో ఆంక్షలు పెట్టి మానసిక క్షోభకు గురిచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం జనవరి ఫస్ట్, ఉగాది, వైకుంఠ ఏకాదశి పర్వదినాల్లో తమకు గతంలో మాదిరి స్వామివారి దర్శనం కల్పించడం లేదని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులకు బయోమెట్రిక్ విధానంలో దర్శనం కల్పించక ఉన్నతాధికారులు నిరాకరించడాన్ని తీవ్రంగా నిరసిస్తున్నారు.

తిరుపతిలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘటన కార్యాలయం

తిరుపతి సిటీ: తిరుపతి పద్మావతిపురంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం ఆంధ్రాబ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ డాక్టర్ జి.ఎస్. ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. సంఘటన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేబీసీపీ సాయి మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణులకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై కార్యాలయంలో అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు శంకరశర్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామభద్ర, ప్రధాన కార్యదర్శి సత్యశ్రీనివాస్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మధుకుమార్ శర్మ, జిల్లా మహిళా అధ్యక్షురాలు బీవీ స్వప్న పాల్గొన్నారు.

తిరుమలలో ఏర్పాట్లు ఘనం.. భక్తులు స్వల్పమే

సాక్షి, తిరుమల: ఆంగ్ల నూతన సంవత్సరం తొలిరోజున శ్రీవారి దర్శనం కోసం టీటీడీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. భక్తులు మాత్రం సాధారణ స్థాయిలోనే వచ్చారు. సోమవారం దర్శనం కోసం ఆదివారం రాత్రి వరకు అన్ని చోట్లా భక్తుల లేక కౌంటర్లు వెలవెలబోయాయి.

అదనపు ఏర్పాట్లు : కొత్త సంవత్సరం కోసం టీటీడీ అదనపు ఏర్పాట్లు చేసింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండి వెలుపల క్యూ వచ్చి నా, అన్నీ సమకూర్చేలా ఏర్పాట్లు చేశారు. నారాయణగిరిలో 16 తాత్కాలిక షెడ్లు నిర్మించారు.

సామాన్యులు, వీఐపీలూ పలుచనే: ఆంగ్ల సంవత్సరం తొలిరోజు శ్రీవారి దర్శనం కోసం భక్తులు ఆసక్తి కనబరచలేదు. ఆదివారం తిరుమలలో భక్తులు చాలా పలచగా కనిపించారు. సామాన్య భక్తులు కూడా చాలా తక్కువగా కనిపించారు. కొత్త సంవత్సరం తొలిరోజు సోమవారం దర్శనం కోసం



ఆలయంలో విద్యుత్ దీపాలంకరణ

ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు రెండో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో తక్కువ స్థాయిలో భక్తులు వచ్చారు. వీఐపీలు కూడా ఆశించిన స్థాయిలో రాలేదు. రాజ్యాంగ హోదాలోని న్యాయమూర్తులు, మంత్రులతోపాటు ఎంపీ, ఎంఎల్‌సీ, ఎంఎల్‌ఏలు కూడా ఎక్కువగా తిరుమలకు రాలేదు.

నమ్మి మోసపోయాం

– గడపగడపకు వైఎస్ఆర్ కార్యక్రమంలో సమస్యల ఏకరువు

తిరుపతి సెంట్రల్ : ''ఈ జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి అయితే మేమంతా బాగుపడుతామని నమ్మి ఓటేసినందుకు మమ్మల్ని బాగా మోసం చేశాడు. ఇక అలాంటి వ్యక్తులను నమ్మేది లేదు. నిత్యం సమస్యలతో సహవాసం చేస్తున్నాం'' అంటూ తిరుపతి నగరంలోని జీవకోన, సత్యనారాయణ పురం ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. ఆదివారం తిరుపతి జీవకోన పరిధిలోని సత్యనారాయణపురంలో గడపగడపకు వైఎస్ఆర్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఆ వార్డు అధ్యక్షుడు టి.రాజేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పార్టీ యువ నాయకుడు భూమన అభినయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు ఈ సందర్భంగా ఆయనకు సమస్యలను ఏకరువు పెట్టారు. రోడ్లు సరిగా లేవని, డ్రైనేజీ అధ్వానంగా ఉందని, దోమలు విపరీతంగా ఉండటంతో నిత్యం రోగాలతో జీవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల ముందే మద్యం దుకాణాలు ఉండటంతో తాగుబోతుల ఆగడాలు ఎక్కువగా ఉన్నాయని, రోడ్లలో వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నామని తెలిపారు.



సత్యనారాణపురంలో నవరత్నాలను వివరిస్తున్న భూమన అభినయ్

సమస్యలపై నిర్లక్ష్యం: ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు చొరవ చూపడం లేదని, సంపాదనపై ఉన్న శ్రద్ధ ఓటేసిన ప్రజలపై లేకపోవడం బాధాకరమని భూమన అభినయ్ తెలిపారు. పేదలు నివసించే సత్యనారాయణపురంలో సమస్యలు వినేనాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసంక్షేమం కోసం వైఎస్సార్‌సీపీ ప్రకటించిన నవరత్నాలను వివరించారు. ప్రత్యేక హోదాకు మద్దతుగా సంతకాలు చేయించారు. నాయకులు వెంకటేష్, శ్రీనివాసులు రెడ్డి, భారతి, కస్తూరి, దొడ్డారెడ్డి రామకృష్ణారెడ్డి, పాముల రమేష్ రెడ్డి, ఆరే అజయ్ కుమార్, బాలిశెట్టి కిషోర్, రఫీ, బండ్ల లక్ష్మీపతి, వాసు, వంశీకృష్ణ, బాలకృష్ణ, అశోక్ రాజు, రామ్మూర్తి రాయల్, తాళ్లవంశీ, దినేశ్ వర్మ, ముకుంద్, చక్రి, వినోద్,సోమేష్, తులసి, నాని, లక్ష్మీపతి, విజయ్, నవీన్ ,ప్రవీణ్, పునీత, గీత, సరస్వతి, జయమ్మ, దుర్గా పాల్గొన్నారు.

తెప్పపై కామాక్షి అమ్మవారి వైభవం





తెప్పపై విహరిస్తున్న శ్రీకామాక్షి అమ్మవారు

తిరుపతి కల్చరల్ : తిరుపతిలోని కపిలేశ్వరస్వామి తెప్పోత్సవాల్లో నాలుగో రోజు ఆదివారం సాయంత్రం కామాక్షి అమ్మవారు తెప్పపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. రోజూ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు కపిలతీర్థంలో తెప్పోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా అలంకార శోభితురాలైన కామాక్షి అమ్మవారు విద్యుద్దీపాలతో అలంకరించిన తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులకు కనువిందు చేశారు. ఈ సంర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు భక్తి సంకీర్తనలను సుమధురంగా ఆలపించారు. సోమవారం శ్రీచండికేశ్వరస్వామి, శ్రీచంద్రశేఖరస్వామి తెప్పలపై విహరిస్తారు. ఆలయ డెప్యూటీ ఈఓ సుబ్రమణ్యం, ఏఈఓ శంకర్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు జగన్ దృష్టికి

యూనివర్సిటీ క్యాంపస్ : జిల్లాలో ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆ పార్టీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు వి.హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఆదివారం కలిశారు. నాలుగు రోజులుగా ఈ యాత్రలో పాల్గొంటున్న విద్యార్థి విభాగం నాయకులు ఆదివారం విద్యార్థి సమస్యలను జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి అవసరమైన పథకాలు చేపట్టాలని కోరారు. ప్రతి విద్యార్థికి ఆంక్షలు లేని ఫీజు రీయింబర్స్‌మెంట్, అధికారంలోకి రాగానే 1.5 లక్షల ఉద్యోగాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు ఇవ్వాలని, ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని కోరారు. జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వారిలో విద్యార్థి సంఘం నాయకులు మురళీధర్, హేమంత్ కుమార్ రెడ్డి, సుధాకర్, సుధీర్ తదితరులు ఉన్నారు.



పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డితో విద్యార్థి నేత హరిప్రసాద్ రెడ్డి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా శివారెడ్డి

తిరుపతి కల్చరల్ : ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శివారెడ్డిని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. గుంటూరులో 3 రోజులుగా జరిగిన ఏఐఎస్ఎఫ్ 47వ రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జి.శశికుమార్, బండి చలపతి, కౌన్సిల్ సభ్యులుగా ఎస్.దామోదరం, ఉదయ్, విష్ణు, మురళి, పవిత్ర ఎన్నికయ్యారు.



శివారెడ్డి

కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగంలో పరిశోధన చేసిన బాలసుబ్రమణ్యంరాజుకు పీహెచ్‌డీ లభించింది. ఈయన ప్రొఫెసర్ పి. గోవిందరాజు పర్యవేక్షణలో 'బాటిల్ నెక్స్ టు పేర్లల్ అప్లికేషన్ పెర్ఫామెన్స్ మల్టీకోర్ అర్కిటెక్చర్, యూజింగ్ లినెక్స్ అనే అంశంపై పరిశోధన చేశారు.



బాలసుబ్రమణ్యం రాజు

సెస్.. కస్‌బుస్

- సెస్ పేరిట అదనపు భారం
- ఆర్టీసీ తీరుపై ప్రయాణికుల ఆగ్రహం

ఆర్టీసీలో సెస్ దోపిడీ ఆగడం లేదు. రోజుకో మాట మార్చి యాజమాన్యం అక్రమ వసూళ్లకు పాల్పడుతోంది. కానీ ప్రయాణికులకు సౌకర్యాల కల్పనలో మాత్రం చేతులెత్తేస్తోంది. అధికారుల తీరుపై సగటు ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందితో వాదనకు దిగుతున్నారు.




బస్సు కోసం ఎదురు చూస్తున్న విద్యార్థులు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని ఆర్టీసీ డిపో నుంచి రోజూ దాదాపు 65 నుంచి 75 వేల మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. ప్రస్తుతం ఉన్న టిక్కెట్ ధర కంటే ఒక్కో టికెట్‌పై రూ. 1, రూ, 2 సెస్ పేరుతో అదనంగా ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నారు. ఆర్డినరీ బస్సుకు రూ. 1, ఎక్స్‌ప్రెస్, లగ్జరరీలకు రూ. 2 చొప్పున వసూలు చేస్తున్నారు. ప్రయాణికులు మాత్రం కేవలం టిక్కెట్‌పై ధర ఎంత ఉంటే అంతా చెల్లించి మోసపోతున్నారు. అధికారులుఈ విషయంలో మిన్నకుండిపోతున్నారు. అయితే సెస్ వంటి అదనపు వసూళ్లను గమనించని చాలా మంది ప్రయాణికులు కేవలం కండక్టర్ చెప్పిన టికెట్ ధరను చెల్లిస్తున్నారు. ఒకరిద్దరు ఇదేమని ప్రశ్నించే వారిపై సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారు. ఆర్టీసీ యూనియన్లు, ప్రజా సంఘాలు వీటిపై ప్రశ్నించలేకపోతున్నాయి. దీంతో సెస్ దోపిడీ మూడు టికెట్లు.. ఆరు స్టేజిలుగా సాగిపోతోంది. గతంలో టిక్కెట్లు ప్రింటింగ్ చేసేందుకు ఖర్చు అవుతుందని సెస్ విధించే వారు. ప్రస్తుతం మిషన్ ద్వారా టిక్కెట్ ఇస్తుండడంతో సెస్ ఎందుకు వసూలు చేస్తున్నారో..? అర్థం కావడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. పైగా ఆర్టీసీ బస్టాండు నిర్వహణ, బస్ పరిశుభ్రత పేరుతో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు.

వసూళ్లు సరే.. వసతులు ఏవీ..

సెస్ పేరిట ఆర్టీసీకి నెలకు రూ. 10 లక్షల చొప్పున ఆదాయం సమకూరుతోంది. అయితే మౌలిక సదుపాయాలు, నిర్వహణ మాత్రం శూన్యం. బస్టాండులో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. కనీసం తాగు నీరు కూడా లేదు. ఈ కారణంగా ప్రయాణికులు ఆరుబయటకు పరుగులు తీస్తున్నారు. అయినా ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడం లేదు.

వివరాలు..

చిత్తూరులోని డిపోలు	2
బస్సుల సంఖ్య	185
రోజూ తిరిగే కిలో మీటర్లు	60 వేలు
డిపోలోని కార్మికులు	1,345
రోజూ సగటున ప్రయాణికులు	60 నుంచి 75 వేలు
సెస్ పేరిట వచ్చే ఆదాయం నెలకు	రూ.10 లక్షలు

వసూళ్లు సరికాదు..



ప్రయాణికులు ఇప్పటికే టికెట్ల ధర అధికంగా చెల్లిస్తున్నారు. కానీ యాజమాన్యం ఇలా ఒక్కో టిక్కెట్‌పై రూ.1, రూ. 2 చొప్పున వసూలు చేయడం దారుణం. ఇదేమీ సగటు ప్రయాణికులకు తెలియక సెస్ కడుతున్నారు. యాజమాన్యం దోపిడీ అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఈ విషయంలో ప్రధాన బాధ్యత ప్రభుత్వానిదే. *– మోహన్, వేల్కూరు, జీడీ నెల్లూరు మండలం*

బహిరంగంగా వసూలు చేస్తే ఎలా...



ప్రయాణికులకు తెలియదని ఇలా బహిరంగా సెస్ పేరుతో డబ్బులు వసూలు చేయడం సరికాదు. పాలకుల తీరు అధ్వానంగా ఉండడం వల్ల ఆర్టీసీ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలి. ప్రయాణికులపై భారాన్ని ఎత్తివేయాలి. లేకుంటే తగిన బుద్ధి చెబుతారు.

– కే.ఆర్. బాబు, ప్రయాణికుడు, చిత్తూరు


ప్రజా సంకల్ప యాత్రలో వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు గాయత్రిదేవి

జంగాలపల్లెకు ఘన సన్మానం

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్ సీపీ చిత్తూరు పార్లమెంట్ యువత అధ్యక్షుడిగా ఎంపికైనా మధుసూదన్ రాయల్, గుడిపాల వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడుగా ప్రసాద్‌రెడ్డి ఆదివారం చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడు జంగాలపల్లి శ్రీనివాసులని ఘనంగా సన్మానించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు దిలీప్, శివాజీ, ప్రసాద్‌రెడ్డి, నారాయణ, సయ్యద్, జగన్, శ్రీకాంత్‌రెడ్డి, సందీప్, తిలక్, వెంకటేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జంగాలపల్లె శ్రీనివాసులు మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గ ప్రజలు కొత్త సంవత్సరంలో సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.


జేఎంసీని సన్మానిసున్న వైఎస్సార్ సీపీ నాయకులు

రేపటి నుంచి జన్మభూమి

చిత్తూరు రూరల్: చిత్తూరు రూరల్ మండల పరిధిలోని 17 పంచాయతీల్లో మంగళవారం నుంచి 11వ తేదీ వరకు జరిగే జన్మభూమి కార్యక్రమ వివరాలను తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీ ఉదయం కుర్చివేడు, మధ్యాహ్నం బీఎన్‌ఆర్‌పేట, 3న ఉదయం పచ్చనపల్లి, మధ్యాహ్నం అనంతాపురం, 4న ఉదయం పాలూరు, మధ్యాహ్నం ఆనగల్లు, 5న ఉదయం దిగువమాసాపల్లి, మధ్యాహ్నం ముత్తుకూరు, 6న ఉదయం గువ్వకల్లు, మధ్యాహ్నం పెరుమాళ్లకండ్రిగ, 7న ఉదయం తాళంబేడు, మధ్యాహ్నం చింతలగుంట, 8న ఉదయం నాయని చెరువు, మధ్యాహ్నం పెద్దిశెట్టిపల్లి, 9న ఉదయం తుమ్మింద, మధ్యాహ్నం తొప్పాతి పంచాయతీల్లో జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే 11వ తేదీన మండల కార్యాలయంలో జన్మభూమి సభ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

అనారోగ్యంతో ఏఎస్ఐ మృతి

చిత్తూరు రూరల్: చిత్తూరు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏఎస్ఐగా పనిచేస్తున్న అల్లస్వామి (58) ఆదివారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా ఈయన అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రోజురోజూకూ ఆరోగ్యం క్షీణించడంతో యాదమరి మండలం మార్లబండపల్లిలోని ఆయన నివాసంలో ఆదివారం ఉదయం మరణించారు. ఆ శాఖ అధికారులు, సిబ్బంది అల్లస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కగా అల్లస్వామి 1987 జూలైలో పోలీసు ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి ఆయన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ మంచిపేరు తెచ్చుకున్నారు.

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సీసీ కెమేరాల ఏర్పాటు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సీసీ కెమేరాలను పెద్దఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. రోగుల పర్యవేక్షణతో పాటు ఆసుపత్రి సిబ్బంది పనితీరును గమనించేందుకు కెమేరాలు అమర్చుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా ఎం.ఎస్ భవనంలో ప్రతి వార్డుకూ కెమేరాలు బిగిస్తున్నామన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై ఇక కఠిన చర్యలు ఉంటాయని చెబుతున్నారు.

నేడు జెడ్పీలో డైరీ ఆవిష్కరణ

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించనున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి ఆదివారం విలేకర్లకు తెలిపారు. జెడ్పీ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది హాజరు కావాలని కోరారు.

పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు


లిటిల్‌రోస్ పాఠశాలలో..


దుస్తులు పంచిపెడుతున్న రవీంద్రభారతి విద్యార్థులు


సరస్వతి విద్యానికేతన్‌లో..


విద్యావిహార్‌లో..

నగరంలోని పలు పాఠశాలల్లో కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందంగా గడిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను చెప్పుకున్నారు. - చిత్తూరు ఎడ్యుకేషన్

వెండితెర తెలుగు/తమిళం



ఎంఎస్‌ఆర్	ఎంసీఏ
చాణుక్య	ప్రాజెక్టు – 2 (ఇ)
విజయలక్ష్మి	జూమంజీ – 2
దేవి	ఒక్క క్షణం
రాఘవ	2 కంట్రీస్
ఆనంద	వేలక్కారన్ (త)
గురునాథ	హలో
వెంకటేశ్వర	సక్కపోడు రాజా (త)

వసతులు ఒట్టిమాటే

- మార్కెట్ యార్డులో కనీస వసతులు కరువు
- ఆరుబయటే వ్యాపారాలు
- బోర్డులకే పరిమితమైన 4శాతం కమీషన్
- నేటికీ ఏర్పాటుకాని ప్రాసెసింగ్ యూనిట్

మదనపల్లె: చిత్తూరు జిల్లాలో సాగు విస్తీర్ణం 1.60 లక్షల హెక్టార్లు ఉండగా, ఇందులో సుమారు 40వేల హెక్టార్లలో టమాట సాగు చేస్తున్నారు. పడమటి మండలాలైన తంబళ్లపల్లె, పీలేరు, మదనపల్లె నియోజకవర్గాల్లోని రైతులకు టమాట ప్రధాన పంట. దీనిని సాగు చేసినంతగా మరే ఇతర పంటను సాగుచేసేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. మార్కెట్లో టమాట పరిస్థితి ఎలా ఉంటుందంటే.. ఒక్కోసారి పెరిగిన ధరల సంతోషంతో ఆనందభాష్పాలు వస్తే.. మరోసారి పడిపోయిన ధరలతో కన్నీళ్లు రాలుతాయి. టమాట ధరలు పతనమై అథఃపాతాళానికి చేరిన సమయంలో రైతులు అనేక సందర్భాల్లో టమాటాలను రోడ్డుపై పారబోసి నిరసన తెలిపిన సందర్భాలు కోకొల్లలు.



టమాట పేరు చెప్పగానే మొట్టమొదట గుర్తుకువచ్చేది మదనపల్లె. దేశంలోనే టమాట క్రయవిక్రయాల్లో పేరుమోసి, విదేశాలకు సైతం ఎగుమతులు చేసిన చరిత్ర మదనపల్లె మార్కెట్‌కు ఉంది. సంవత్సరం పొడవునా సీజన్, అన్ సీజన్‌తో సంబంధం లేకుండా ప్రతిరోజు విక్రయాలు జరిపే ఏకైక మార్కెట్. ఇంతటి ఘనచరిత్ర కలిగిన మార్కెట్లో అష్టకష్టాలకు ఓర్చి కాయలు తీసుకువచ్చే రైతులకు మాత్రం ఎలాంటి వసతులు లేకపోవడం దౌర్భాగ్యం.

ఆరుబయటే వ్యాపారాలు..

మదనపల్లె మార్కెట్‌కు సీజన్‌లో సుమారు 600–1,000 మెట్రిక్ టన్నుల టమాటాలు వస్తాయి. ఇక్కడి పరిసర ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటకలోని చింతామణి, శ్రీనివాసపురం, లక్ష్మీపురం క్రాస్, అనంతపురం జిల్లాల నుంచి రైతులు టమాటాలు తీసుకువస్తారు. అన్‌సీజన్ లోనూ 250 మెట్రిక్ టన్నుల వరకు కాయలు వస్తాయి. వీటిని తీసుకువచ్చిన రైతులు కాయలను వ్యాపారుల కోసం ఉంచేందుకు ప్రత్యేకమైన షెడ్లు లేవు. ఉన్న షెడ్లను కాస్తా మార్కెట్ యార్డు అధికారులు కమీషన్ ఏజెంట్లకు కేటాయించడంతో రైతులు ఆరుబయట కాయలను ఉంచాల్సి వస్తోంది. దీంతో కాయలు ఎండకు ఎండి కమిలిపోవడం, మెత్తగా మారడం, ఎగుమతులకు పనికిరాకుండా పోతూ తక్కువ ధరలు పలుకుతున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

కంపెనీలు వచ్చినా కొనుగోళ్లకు చూపని ఆసక్తి..

మదనపల్లె టమాట మార్కెట్‌లో రైతుల నుంచి కాయలను కొనుగోలు చేసేందుకు, రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు ముందుకువచ్చిన బడా కంపెనీలు.. రిలయన్స్, కిసాన్ మార్కెటింగ్, హెరిటేజ్ ఫ్రెష్ తదితర రాలు కంపెనీలు వచ్చి పరిశీలించాయే తప్ప ఇంతవరకు మార్కెట్లో సరుకును కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. వ్యాపారాలు చేయకున్నా వారికి పెద్ద పెద్ద గోడౌన్లు కేటాయించారు.

ధర పడిపోతే దారేదీ..?

టమాటాను వాణిజ్య పంటగా గుర్తించి మద్దతు ధర ప్రకటించాలన్న డిమాండ్ ఎంతోకాలంగా రైతుల నోట వినిపిస్తోంది. ధరలు విపరీతంగా పడిపోయినప్పుడు వీటిని నిల్వ ఉంచేందుకు కోల్డ్‌స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్‌తో గుజ్జుచేసి, డిమాండ్ అధికంగా ఉన్నపుడు విక్రయించుకునే అవకాశం ఉంది. రైతులకు ఈ సౌకర్యాలు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ఆదిశగా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణం.

బోర్డులకే పరిమితమైన 4 శాతం కమీషన్..

రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు మార్కెట్ యార్డుల్లో కేవలం 4శాతం కమీషన్ వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎక్కువ శాతం కమీషన్లు తీసుకున్న వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు భవిష్యత్తులో వ్యాపారం చేయకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ ఈ ఆదేశాలు కేవలం బోర్డులకే పరిమితమయ్యాయి. ఎక్కడా 4 శాతం వసూలు చేస్తున్న దాఖలాలు లేవు. ఎవరైనా రైతులు ఆవేదనతో ఫిర్యాదు చేస్తే, హడావుడిగా అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారే తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

అంతంతమాత్రంగానే 'ఈ-నామ్'..

రైతుకు మద్దతు ధర లభించేందుకు, కొనుగోళ్లలో పారదర్శకతను అమలు చేసేందుకు కేంద్రప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రారంభించిన ఈ-నామ్ మార్కెటింగ్ అంతంతమాత్రంగానే అమలవుతోంది. కేవలం రైతులు మార్కెట్‌కు తీసుకువస్తున్న టమాట కాయలను నమోదు చేసేందుకు తప్ప కొనుగోళ్లు, అమ్మకాలు ఆన్‌లైన్ విధానంలో జరగడం లేదు. కేవలం మార్కెట్ యార్డులో జరుపుతున్న క్రయవిక్రయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఈ-నామ్ మార్కెటింగ్ అమలవుతోందంటూ ప్రచారం చేసుకుంటున్నారు.

ధరల స్థిరీకరణ, జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వినతి..

ఆరుగాలం శ్రమించి పండించిన పంట మార్కెట్లో దళారుల చేతిలో మోసపోకుండా, రైతుకు గిట్టుబాటు ధర లభించేలా ఇతర వాణిజ్య పంటల్లా టమాటకు స్థిరమైన ధర నిర్ణయించాలని రైతులు కోరుతున్నారు. అలాగే టమాట ధరలు పతనమైన సమయంలో జ్యూస్ ఫ్యాక్టరీ, గుజ్జు పరిశ్రమ, ప్రాసెసింగ్ యూనిట్ లాంటివి ఏర్పాటు చేస్తే రైతులు నష్టపోకుండా నిలదొక్కుకునేందుకు ఆసరాగా ఉంటుందని వినతి చేస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించుకున్నా ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు వాపోతున్నారు.

పత్రికల్లోనే అభివృద్ధి

- ప్రజా సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లాలి
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి



బైక్‌ర్యాలీలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి



సీటీఎంలో చేనేత సదస్సు ఏర్పాట్లను పరిశీలిస్తున్న విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డా.దేశాయ్‌తిప్పారెడ్డి

మదనపల్లె : టీడీపీ పాలనలో అభివృద్ధి పత్రికల్లో తప్ప ప్రత్యక్షంగా ఎక్కడా కనిపించడం లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం విషయమై స్థానిక దేశాయ్ ఫంక్షన్ హాలులో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, 2014 ఎన్నికల్లో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రజలను అడుగడుగునా మోసగిస్తూ, సొంత ఆస్తుల పెంపే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ అరాచకాలను, అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కష్టకాలంలో అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకి పార్టీ అధికారంలోకి రాగానే సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. ప్రజల సమస్యలను జగన్ దృష్టికి తీసుకువచ్చి సమస్యల పరిష్కారానికి సలహాలు, సూచనలు అందజేస్తూ ప్రజామోద మేనిఫెస్టో రూపకల్పనకు సహకరించాలన్నారు. ఎమ్మెల్యే డా.దేశాయ్‌తిప్పారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాదయాత్రను తమ ఇంటి కార్యంగా భావించి విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. సీటీఎంలో చేనేత సదస్సు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డా.దేశాయ్‌తిప్పారెడ్డి తెలిపారు. ఆదివారం సీటీఎంలో చేనేత సదస్సు ఏర్పాట్లను వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు విజయసాయిరెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తదితరులు పరిశీలించారు.

పాదయాత్రకు మద్దతుగా మెగా బైక్ ర్యాలీ

జగన్ పాదయాత్రకు మద్దతుగా ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెగా బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలాది మంది యువకులు తరలిరాగా, విజయసాయిరెడ్డి వారందరితో కలిసి తానూ స్వయంగా ద్విచక్రవాహనం నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేడ్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండు, అప్పారావు వీధి, బెంగళూరు బస్టాండు, ఎన్టీఆర్ సర్కిల్, నీరుగట్టువారిపల్లె, బైపాస్ రోడ్ మీదుగా అంబేడ్కర్ సర్కిల్‌కు చేరుకుంది. ర్యాలీ పొడగునా యువత జై జగన్.. జై వైఎస్సార్ అంటూ నినదించారు. కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర ప్రధాన మహిళా కార్యదర్శి షమీం అస్లాం, ఎంపీపీ సుజనా బాలకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు జింకా వెంకటాచలపతి, దేశాయ్ జయదేవ్, చిప్పిలి జగన్నాధరెడ్డి, చేనేత విభాగం అధ్యక్షులు భువనేశ్వరి సత్య, కౌన్సిలర్లు మస్తాన్‌రెడ్డి, బీఏ.ఖాజా, ఫర్హానా రఫీ, పూల వేమనారాయణ, అంజనేయులు, నాయకులు మస్తాన్ ఖాన్, ఇర్ఫాన్ ఖాన్, షరీఫ్, ఎస్.ఏ.కరీముల్లా, కమాల్, హర్షవర్ధన్‌రెడ్డి, పాల్ బాలాజీ, పట్టణ కన్వీనర్ సురేంద్ర, రూరల్ కన్వీనర్ మహేష్, జన్నే రాజేంద్ర, ఎస్సీ సెల్ కన్వీనర్ కోటూరి ఈశ్వర్, మహిళా విభాగం రోలింగ్ మల్లిక, సెల్వి, వైజయంతి, సర్పంచులు శరత్‌రెడ్డి, నాగరాజారెడ్డి, నాగిరెడ్డి, పూజారి రమేష్, మేస్త్రీ శ్రీనివాసులు, నూర్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర ఏర్పాట్ల పరిశీలన



కలికిరి ఎల్లమ్మకు పూజలు చేస్తున్న తలశిల రఘురాం, పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే చింతల

కలికిరి: కలికిరి మండల పరిధిలో ఈ నెల 3న జరుగనున్న ప్రజా సంకల్పయాత్ర ఏర్పాట్లను ఆదివారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తలశిల రఘురాం, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పరిశీలించారు. 3న ఉదయం వాల్మీకిపురం మండలం చింతపర్తి వద్ద నుంచి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర ప్రారంభమవుతుందని, కలికిరి మండలంలో జేఎన్‌టీయూ, నాలుగు రోడ్ల కూడలి, ఆర్టీసీ బస్టాండ్, ఆర్ఎస్.రోడ్డు, సదుం క్రాస్ (మొరవ), కె.మాదిగపల్లి మీదుగా చెరువుముందరపల్లి వరకు సాగుతుందని వారు తెలిపారు. మధ్యాహ్నం నాలుగు రోడ్ల కూడలిలో భారీ బహిరంగ సభ జరుగుతుందని చెప్పారు. రూట్ మ్యాప్‌ను, జగన్‌మోహన్‌రెడ్డి బసచేయనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం ప్రజా సంకల్పయాత్ర విజయవంతం కావాలని కలికిరి గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ మండల కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, వాల్మీకిపురం మండల అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, హరీష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డివారి వెంకటరెడ్డి, ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నాయకులు మధుసూదన్‌రెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

మోడల్ ప్రవేశ పరీక్షకు స్పందన

తిరుపతి ఎడ్యుకేషన్: సైనిక్ స్కూళ్లలో ప్రవేశానికి ఈ నెల 7న జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష జరగనుంది. ఈ పరీక్షకు అనుగుణంగా ఆదివారం వరదరాజనగర్‌లోని విశ్వం విద్యాసంస్థలో మోడల్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు రాష్ట్ర నలుమూలల నుంచి 632 మంది విద్యార్థులు హాజరయ్యారు. విశ్వం విద్యాసంస్థల అధినేత ఎన్.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మోడల్ ప్రవేశ పరీక్ష రాయడం ద్వారా అసలైన పరీక్ష సులభంగా రాయవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో ఆత్మస్థైరం మెరుగుపడి మంచి ర్యాంకు సాధించడానికి మోడల్ పరీక్ష దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఎన్.తులసి, ప్రధానోపాధ్యాయులు సుబ్రమణ్యం, పీఆర్వో శివప్రసాద్ పాల్గొన్నారు.


మోడల్ ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

పకడ్బందీగా ప్రజాసంకల్పయాత్ర

సదుం: ప్రజాసంకల్పయాత్ర విజయవంతానికి ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌మోహనరెడ్డి సదుం మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో స్థానిక నాయకులతో ఆదివారం ఆయన సమీక్షించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాదయాత్రలో మమేకమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బహిరంగ సభకు ఎక్కువ మంది ప్రజలు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్‌రెడ్డి, సర్పంచ్ సయ్యద్‌బాషా, నాగరాజారెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట స్వామి, మండల మాజీ ఉపాధ్యక్షుడు ఆనంద, పార్టీ మండల కన్వీనర్ రమేష్‌రెడ్డి, నాయకులు సుబ్రమణ్యంరెడ్డి, రామాంజులు, చిన్నరమణ, పుత్రాజు, మనోహర్‌రెడ్డి, అంజాద్, ఇందాద్, షబ్బీర్, శివారెడ్డి పాల్గొన్నారు.


సదుంలో నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

గోరంతలను కొండంతలుగా చెప్పడమే 'అతిశయోక్తి'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా

10th Class Special
తెలుగు

అమరావతి

సామర్థ్యం: 3. భాషాంశాలు (పదజాలం)

♦ **కింది పదాలకు అర్థాలు రాసి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి.**

1. దగ్గర = చేరువలో, సమీపంలో
రాజంపేట పట్టణానికి దగ్గరలో అన్నమాచార్యుల జన్మస్థలం తాళ్లపాక గ్రామం ఉంది.
2. జగజ్జేగీయమానం = ప్రపంచంచే కీర్తింపబడటం
చరిత్రలో అలెగ్జాండర్ జగజ్జేగీయమానంగా వెలుగొందాడు.
3. వైభవోపేతం = వైభవంతో కూడి ఉండటం
జనక మహారాజు తన కుమార్తె సీత వివాహాన్ని వైభవోపేతంగా జరిపించాడు.
4. పునీతం = పవిత్రం
తథాగతుని పాదస్పర్శతో అమరారామం పునీతమైందని బౌద్ధుల విశ్వాసం.
5. ముగ్ధులు = ఆనంద పరవశులు
హరిక అద్భుత నృత్య ప్రదర్శనను చూసిన ప్రేక్షకులు ముగ్ధులయ్యారు.

♦ **కింది పదాలకు పర్యాయ పదాలు రాసి, వాటితో సొంత వాక్యాలు రాయండి.**

1. కీర్తి = యశస్సు, ఖ్యాతి
మన ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం వినువీధుల్లో రెపరెపలాడాలి.
ఎంతోమంది ఖ్యాతి గడించినవారు ఆంధ్రప్రదేశ్ యశస్సును పెంచారు.
2. కానుక = చందా, కానిక
నేను వినాయక చవితి ఉత్సవాలకు చందా ఇచ్చాను.
అలా కానిక ఇవ్వడం నాకెంతో సంతోషాన్నిచ్చింది.
3. గ్రంథం = పుస్తకం, పొత్తం
పుస్తకాలను పువ్వుల్లాగ చూసుకోవాలి. పొత్తములను మురికి చేయరాదు.
4. రాజు = ప్రభువు, నరపతి
విజయనగర ప్రభువు శ్రీకృష్ణదేవరాయలు. ఆ నరపతి కొలువులో అష్టదిగ్గజ కవులు ఉండేవారు.
5. పురం = నగరం, పట్టణం
మేము కడప నగరంలో నివసిస్తున్నాం. మా పట్టణమంటే మాకెంతో ఇష్టం.
6. సందేహం = అనుమానం, సందిగ్ధం
విద్యార్థులకు చదివేటప్పుడు అనుమానాలు వస్తాయి. ఆ సందిగ్ధాలను ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలి.

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. భయపడు = భయము + పడు – పడ్వాదుల సంధి
2. సందేహపడు = సందేహము + పడు – పడ్వాదుల సంధి
3. ఆనందపడు = ఆనందము + పడు – పడ్వాదుల సంధి
4. సన్నుతి = సత్ + నుతి – అనునాసిక సంధి
5. భంగపడు = భంగము + పడు – పడ్వాదుల సంధి

♦ **కింది ప్రత్యక్ష వాక్యాలను పరోక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. 'నేను నేటి సినిమాలను చూడలేకపోతున్నాను' అని అమ్మతో అన్నాను.
జ. తాను నేటి సినిమాలను చూడలేకపోతున్నానని అమ్మతో అన్నాడు.
2. 'నీకివ్వాల్సింది ఏమీలేదు' అని నాతో అతడన్నాడు.
జ. నాకివ్వాల్సింది ఏమీ లేదని నాతో అతడన్నాడు.

♦ **కింది వాక్యాలను ప్రత్యక్ష కథనంలోకి మార్చి రాయండి.**

1. సుందరకాండ చదవాలని తనకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
జ. 'సుందరకాండ చదువు' అని నాకు ఉపాధ్యాయుడు చెప్పాడు.
2. వాళ్ళమ్మ చెప్పింది భానుప్రకాశ్ ఊరికెళ్లాడని.
జ. 'భానుప్రకాశ్ ఊరికెళ్లాడు' అని వాళ్లమ్మ చెప్పింది.
3. ప్రజ్ఞ పద్యాలు బాగా పాడిందని అందరూ అనుకుంటున్నారు.
జ. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది' అని అందరను కుంటున్నారు.

♦ **కింది వాక్యాలలోని అలంకారాలను గుర్తించండి. లక్షణాలను రాయండి.**

1. వాడు తాటిచెట్టంత పొడవు ఉన్నాడు.
2. దేవాలయ గోపురాలు ఆకాశానికంటుతున్నాయి.
3. రంగయ్య పొలంలో బంగారం పండింది.

జ: పై మూడు వాక్యాల్లో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: విషయాన్ని ఉన్నదాని కంటే ఎక్కువచేసి చెప్పడాన్ని అతిశయోక్తి అంటారు లేదా గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

కందం: చుక్కలు తలపూవులుగా
అక్కజముగ మేను పెంచి యంబర వీధిన్
వెక్కసమై చూపట్టిన
అక్కోమలి ముదము నొందె ఆత్మస్థితిలోన్

జ. పద్యంలో అతిశయోక్తి అలంకారం ఉంది.
లక్షణం: గోరంతలను కొండంతలుగా చేసి చెప్పడాన్ని అతిశయోక్తి అలంకారం అంటారు.
సమన్వయం: హనుమంతుడు తన శరీరాన్ని పెంచాడు. అప్పుడు ఆకాశంలోని నక్షత్రాలు హనుమంతుని తలలో పూవులుగా కనబడ్డాయని చెప్పడం జరిగింది. ఎంత ఎత్తుకెదిగినా ఆకాశంలోని నక్షత్రాలు తల పూవులుగా ఉండడం అనేది జరగదు. కాబట్టి ఇది అతిశయోక్తి అలంకారం అవుతుంది.

మాతృభావన

ప్రకృతి పదాలు – వికృతి పదాలు

1. రాజ్ఞి – రాణి	2. ఆజ్ఞ – ఆన
3. ఛాయ – చాయ	4. రత్నము – రతనము
5. భక్తి – బత్తి	6. గౌరవము – గారవము
7. బ్రహ్మ – బమ్మ / బొమ్మ	8. పుణ్యము – పున్నెము
9. జ్యోతి – జోతి	10. రాశి – రాసి
11. గృహము – గీము	12. దోషము – దోసము
13. అంబ– అమ్మ	14. భాగ్యము – బాగెము

వ్యుత్పత్త్యర్థాలు

వ్యుత్పత్తి పదం	వ్యుత్పత్తి	అర్థం
1. శివుడు	సాధువుల హృదయంలో శయనించి ఉండేవాడు, మంగళప్రదుడు	ఈశ్వరుడు
2. పతివ్రత	పతిని సేవించడమే వ్రతంగా కలిగినది	సాధ్వి
3. పురంధ్రి	గృహమును ధరించునది	ఇల్లాలు
4. అంగన	శ్రేష్ఠమైన అవయవాలు కలది	స్త్రీ

నానార్థాలు

1. వాసము = ఇల్లు, వస్త్రం
2. సూత్రము = దారం, వ్యాకరణ సూత్రం, నియమం
3. చరణము = పాదం, పద్యపాదం, వేదభాగం, కిరణం
4. హరి = కోతి, ఇంద్రుడు, విష్ణువు
5. రత్నము = మణి, శ్రేష్ఠము, సూదంటు రాయి

♦ **కింది పద్య పాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. దాని లక్షణం రాయండి.**

'అనుచున్ జీవుఖు మీఱు కన్నుఁగవతో, నాస్పందతోష్ఠంబుతో ఘన హుంకారముతో నటద్భ్రుకుటితో గర్జిల్లు నా భోసలేశున్ జూడన్ ...'
అలంకారం: స్వభావోక్తి
లక్షణం: జాతి, గుణ, క్రియాదులను ఉన్నవి ఉన్నట్లుగా వర్ణిస్తే దాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

♦ **కింది పద్య పదాలకు గురు, లఘువులను గుర్తించి, గణ విభజన చేసి, అవి ఏ పద్యాలకు సంబంధించినవో రాయండి.**

1. మ | స | జ | స | త | త | గ
UUU | IIU | IUI | IIU | UUI | UUI | U
ఆయేమీ యొకరా జివాన మునుబు ణ్యావాస మునీద్ని నా
పద్యం: శార్దూలం
గణాలు: మ, స, జ, స, త, త, గ
యతి మైత్రి: 1-13 అక్షరాలు

2. స | భ | ర | న | మ | య | వ
IIU | UII | UIU | III | UUU | IUU | IU
అనల జ్యోతుల నీపతి వ్రతలం బాపాచా రులైడా యుభూ
పద్యం: మత్తేభం
గణాలు: స, భ, ర, న, మ, య, వ
యతి మైత్రి: 1-14 అక్షరాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేర్లు రాయండి.**

1. పుణ్యావాసము = పుణ్య + ఆవాసము – సవర్ణదీర్ఘ సంధి
2. మదోన్మాదము = మద + ఉన్మాదము – గుణ సంధి
3. స్నిగ్ధాంబుద = స్నిగ్ధ + అంబుద – సవర్ణదీర్ఘ సంధి
4. సరభసోత్సాహం = సరభస + ఉత్సాహం – గుణసంధి
5. గుణౌద్ధత్యం = గుణ + ఔద్ధత్యం – వృద్ధి సంధి
6. రసైక స్థితి = రస + ఏకస్థితి – వృద్ధి సంధి
7. బంధమూడ్చి = బంధము + ఊడ్చి – ఉత్వ సంధి
8. అవ్వారల = ఆ + వారల – త్రిక సంధి
9. భక్తులాలు = భక్త + ఆలు – రుగాగమ సంధి
10. బాలెంతరాలు = బాలెంత + ఆలు – రుగాగమ సంధి
11. గుణవంతురాలు = గుణవంత + ఆలు – రుగాగమ సంధి
12. దేశాల = దేశము + ల – ులులల సంధి
13. పుస్తకాలు = పుస్తకము + లు – ులులల సంధి
14. సమయాన = సమయము + న – ులులల సంధి
15. వాఙ్మయం = వాక్ + మయం – అనునాసిక సంధి
16. రాణ్మహేంద్రవరం = రాట్ + మహేంద్రవరం – అనునాసిక సంధి
17. జగన్నాథుడు = జగత్ + నాథుడు – అనునాసిక సంధి
18. తన్మయము = తత్+ మయము – అనునాసిక సంధి
19. రాణ్మణి = రాట్ + మణి – అనునాసిక సంధి
20. మరున్నందనుడు = మరుత్ + నందనుడు – అనునాసిక సంధి

జానపదుని జాబు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

1. ఆహాహా = ఆహా + ఆహా – ఆమ్రేడిత సంధి
2. ఏమేమి = ఏమి + ఏమి – ఆమ్రేడిత సంధి
3. అక్కడక్కడ = అక్కడ + అక్కడ – ఆమ్రేడిత సంధి
4. పట్టపగలు = పగలు + పగలు – ఆమ్రేడిత సంధి
5. పూరెమ్మ = పూవు + రెమ్మ – ప్రాతాది సంధి
6. పూఁదోట = పూవు + తోట – ప్రాతాది సంధి
పూ + తోట – సరళాదేశ సంధి
7. మీఁగడ = మీదు + కడ – ప్రాతాది సంధి
మీ + కడ – సరళాదేశ సంధి
8. కెందామరలు = కెంపు + తామరలు – ప్రాతాది సంధి
కెం + తామరలు – సరళాదేశ సంధి
9. ప్రాయిల్లు = ప్రాత + ఇల్లు – ప్రాతాది సంధి
ప్రా + ఇల్లు – యడాగమ సంధి

♦ **కింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.**

1. మహేశ్ పాఠం చదివాడు. మహేశ్ పాఠం అర్థం చేసుకున్నాడు.
జ. మహేశ్ పాఠం చదివి, అర్థం చేసుకున్నాడు.
2. వైద్యుడు ప్రథమ చికిత్స చేస్తాడు. వైద్యుడు మందులు ఇస్తాడు.
జ. వైద్యుడు ప్రథమ చికిత్స చేశాక మందులు ఇస్తాడు.
3. మనస్విని టీవీ చూస్తుంది. మనస్విని నృత్యం చేస్తుంది.
జ. మనస్విని టీవీ చూస్తూ నృత్యం చేస్తుంది.

♦. **కింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యాలుగా మార్చి రాయండి.**

1. రామకృష్ణారెడ్డి గురువు. వెంకటరమణ శిష్యుడు.
జ. రామ కృష్ణారెడ్డి వెంకటరమణలు గురుశిష్యులు.
2. చందన సంగీతం నేర్చుకుంటుంది. చందన నృత్యం నేర్చుకుంటుంది.
జ. చందన సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.
3. హరికకు పాడటమంటే ఆసక్తి. హరికకు వినడమంటే విరక్తి.
జ. హరికకు పాడటమంటే ఆసక్తి, కానీ వినడమంటే విరక్తి.
4. రాజు బడికి వచ్చాడు. నాయుడు బడికి వచ్చాడు. ప్రసాద్ బడికి వచ్చాడు.
జ. రాజు, నాయుడు, ప్రసాద్‌లు బడికి వచ్చారు.
5. ఆయన కవి. ఆయన గాయకుడు. ఆయన విద్యావేత్త.
జ. ఆయన కవి, గాయకుడు, విద్యావేత్త.

సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?



బొమ్మనబోయిన శ్రీనివాస్
సీనియర్ ఫ్యాకల్టీ

డీఎస్సీ సోషల్ స్టడీస్ ప్రత్యేకం

ప్రకృతి వైపరీత్యాలు

మాదిరి ప్రశ్నలు

1. భారతదేశంలో తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతాలు ఏవి?
ఎ) తూర్పు, ఈశాన్య ప్రాంతాలు
బి) తూర్పు, ఆగ్నేయ ప్రాంతాలు
సి) పశ్చిమ, నైరుతి ప్రాంతాలు
డి) పశ్చిమ, వాయవ్య ప్రాంతాలు

2. వరదలు ఎక్కువగా సంభవించే మైదాన ప్రాంతాలు ఏవి?
ఎ) గంగా సింధూ మైదానం
బి) దక్కన్ పీఠభూమి మైదాన ప్రాంతం
సి) కృష్ణా- గోదావరి డెల్టా మైదానం
డి) గంగా-బ్రహ్మపుత్ర మైదానం

3. దక్షిణ భారతదేశంలో తీవ్ర కరువుకు గురయ్యే ప్రాంతం ఏది?
ఎ) రాయలసీమ (ఆంధ్రప్రదేశ్)
బి) కొంగునాడు (తమిళనాడు)
సి) దక్షిణ తెలంగాణ
డి) వయనాడు (కేరళ)

4. కింది వాటిలో వేగంగా వచ్చే విపత్తులు కానివి ఏవి?
ఎ) అగ్నిపర్వతాలు పగిలిపోవడం
బి) కొండ చరియలు విరిగిపడటం
సి) వరదలు రావడం
డి) కరువుకాటకాలు సంభవించడం

5. కింది వాటిలో విపత్తుల నిర్వహణ చర్యలకు సంబంధించనిది ఏది?
ఎ) విపత్తులు రాకుండా ఆపడం
బి) విపత్తుల ప్రభావాన్ని తగ్గించడం
సి) విపత్తులను ఎదుర్కొనే సంసిద్ధతను ఏర్పరచడం
డి) పైవేవీ కావు

6. 'సునామీ' అనే పదంలో 'సు' అంటే జపాన్ భాషలో అర్థమేమిటి?
ఎ) అల బి) ప్రమాదం
సి) సముద్రం డి) రేవు

7. సునామీకి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
ఎ) సునామీ అలలు తీరాన్ని చేరుతున్నప్పుడు వాటి వేగం, తరంగ దైర్ఘ్యం తగ్గుతుంది
బి) సముద్రంలో భూపలకల కదలికల వల్ల, అగ్నిపర్వతాల విస్ఫోటనం వల్ల, కొండచరియలు విరిగిపడటం వల్ల సునామీ వస్తుంది
సి) రోజులో ఏ సమయంలోనైనా సునామీ సంభవించవచ్చు
డి) పైవన్నీ సరైనవే

8. తక్కువ వర్షపాతం కురవడం అంటే?
ఎ) సగటు వర్షపాతం కంటే తక్కువగా వర్షం పడటం
బి) సగటు వర్షపాతం కంటే 20-59 శాతం తక్కువగా వర్షం పడటం
సి) సగటు వర్షపాతం కంటే 19 శాతం ఎక్కువ నుంచి 19 శాతం తక్కువ వరకు వర్షపాతం ఉండడం
డి) సగటు వర్షపాతంలో 60 శాతం కంటే తక్కువగా వర్షం పడటం

9. కరువు ప్రభావం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూగర్భ నీటిమట్టం పడిపోతుంది
బి) ప్రజల వలసలు పెరుగుతాయి
సి) వ్యవసాయ అనుబంధ రంగాల్లోని ప్రజల కొనుగోలు శక్తి పడిపోతుంది
డి) పైవేవీ కావు

10. IWMPను విస్తరించండి.
ఎ) Integrated Watershed Management Programme
బి) Internal Water Management Programme
సి) Integrated Water Maintenance Project
డి) Internal Watershed Management Project

11. 'టెర్రరిజం' (ఉగ్రవాదం) అనే ఆంగ్ల పదం 'Terrorisme' అనే ఏ భాషాపదం నుంచి ఉద్భవించింది?
ఎ) గ్రీక్ బి) ఫ్రెంచ్
సి) లాటిన్ డి) ఇటాలియన్

12. భూకంపం సంభవించే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
ఎ) భూకంప నాభి
బి) భూకంప అధికేంద్రం
సి) భూకంప ద్రోణి
డి) భూకంప పరివాహం

13. భూకంపాలను నమోదు చేసే కేంద్రాలకు మొదటగా చేరే తరంగాలు ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) M తరంగాలు డి) L తరంగాలు

14. కింది వాటిలో 'ర్యాలీ తరంగాలు' ఏవి?
ఎ) P తరంగాలు బి) S తరంగాలు
సి) T తరంగాలు డి) L తరంగాలు

15. భూ ఉపరితలంపై నష్టానికి కారణమవుతున్న భూకంప తరంగాలు ఏవి?
ఎ) ప్రాథమిక తరంగాలు
బి) గౌణ తరంగాలు సి) దీర్ఘ తరంగాలు
డి) చర్యశీలా తరంగాలు

16. లోతునాభి (Deep Focus) భూకంపాలు అంటే?
ఎ) భూకంప నాభి లోతు 300కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
బి) భూకంప నాభి లోతు 500కి.మీ. కంటే అధికంగా ఉండి ఏర్పడే భూకంపాలు
సి) భూకంప నాభి లోతు 300కి.మీ.- 500కి.మీ. మధ్య ఉండి ఏర్పడే భూకంపాలు
డి) భూకంప అభికేంద్రానికి అతి లోతుగా ఏర్పడే భూకంపాలు

17. కింది వాటిలో భూకంపాలు సంభవించడానికి కారణం కానిది ఏది?
ఎ) హిమ సంపాతాలు
బి) భూపాతాలు
సి) అత్యధిక స్థాయిలో అంతర్భూజల నిక్షేపాలను వినియోగించడం
డి) పైవేవీ కావు

18. అత్యధికంగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) అల్యూషియన్ ద్వీపాలు
బి) కాకసస్ పర్వతాలు
సి) కురైల్ ద్వీపాలు డి) అక్షైచీ పర్వతాలు

19. కింది వాటిలో అత్యంత తీవ్ర భూకంపం ఏది?
ఎ) కోయనా భూకంపం (మహారాష్ట్ర- 1967)
బి) ఉత్తర కాశీ భూకంపం (ఉత్తరప్రదేశ్- 1991)
సి) లాతూరు భూకంపం (మహారాష్ట్ర- 1993)
డి) భుజ్ భూకంపం(గుజరాత్- 2001)

20. 'ఫుజిటా స్కేలు' ఏ ప్రకృతి విధ్వంసాన్ని వర్గీకరిస్తుంది?
ఎ) భూకంపాలు బి) టోర్నెడోలు
సి) సునామీలు డి) భూపాతాలు

21. జాతీయ విపత్తుల నిర్వహణ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
ఎ) డిసెంబర్ 28 బి) అక్టోబర్ 29
సి) మే 10 డి) జూన్ 27

22. సాధారణంగా సునామీ సగటు వేగం ఎంత ఉంటుంది?
ఎ) 800 కి.మీ./గం.
బి) 500 కి.మీ./గం.
సి) 1000 కి.మీ./గం.
డి) 200 కి.మీ./గం.

23. ఇంటర్నేషనల్ సునామీ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) ఇవా (హవాయి)
బి) హోనోలులు (హవాయి)
సి) పాల్మర్ (అలస్కా) డి) గోవా

24. జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థను ఏ సంవత్సరంలో నెలకొల్పారు?
ఎ) 2005 బి) 2006
సి) 2008 డి) 2009

25. జాతీయ విపత్తు స్పందన దళం (National Disaster Response Force) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) చెన్నై
సి) న్యూఢిల్లీ డి) ముంబై

26. కింది వాటిలో విపత్తు నిర్వహణ చర్యల్లో భాగం కాని కార్యక్రమం ఏది?
ఎ) సహాయక చర్యలు చేపట్టడం
బి) నియంత్రణ
సి) పునరావాసం కల్పించడం
డి) ఉపశమన చర్యలు

27. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) కేంద్ర హోం మంత్రి
బి) కేంద్ర రక్షణ మంత్రి
సి) కేంద్ర పర్యావరణ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి
డి) ప్రధానమంత్రి

28. 'డిజాస్టర్' (విపత్తు) అనే ఆంగ్ల పదం 'Dusaster' అనే గ్రీకు పదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) ప్రమాదకరమైన పక్షి
బి) దుష్ట రాక్షసి సి) చెడు నక్షత్రం
డి) శాంతి దేవత

29. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.0గా నమోదైతే, అది ఎన్ని అణుబాంబుల శక్తితో సమానంగా అంచనా వేస్తారు?
ఎ) 100 బి) 1000
సి) 10 డి) 10,000

30. ఇప్పటివరకు అత్యధిక ప్రాణ నష్టం కలిగించిన తుఫాన్ ఏది?
ఎ) కత్రినా బి) టిప్
సి) భోలా డి) ఐలా

31. భూకంప సముద్ర తరంగం అంటే?
ఎ) భూకంపం బి) సునామీ
సి) టొర్నెడో డి) భూపాతం

32. 'టొర్నెడో' అనే ఆంగ్ల పదం 'Tronada' అనే స్పానిష్ భాషాపదం నుంచి వచ్చింది. దాని అర్థం ఏమిటి?
ఎ) గాలి తుఫాను బి) మెరుపుల వర్షం
సి) భయంకరమైన ఉరుము
డి) ఉరుముల తుఫాను

33. అతి తీవ్రమైన టొర్నెడోల వాయువేగం గంటకు ఎన్ని కిలోమీటర్లు?
ఎ) 100 పైన బి) 200 పైన
సి) 300 పైన డి) 500 పైన

34. కాన్సాస్ (USA) నగరంలోని ఒక పిండి బస్తా ఏ ప్రకృతి విపత్తు వల్ల 177 కి.మీ. దూరంలోని ప్రదేశంలో లభించింది?
ఎ) సునామీ బి) భూపాతం
సి) వరదలు డి) టొర్నెడో

35. ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన టొర్నెడోలు ఏ దేశంలో సంభవిస్తున్నాయి?
ఎ) యు.ఎస్.ఎ. బి) కెనడా
సి) బంగ్లాదేశ్ డి) న్యూజిలాండ్

36. భూపాతాలకు దారితీసే ప్రధాన కారణాల్లో కింది వాటిలో లేనిది ఏది?
ఎ) భూసహజ ప్రకంపనలు
బి) అటవీ నిర్మూలన
సి) శిలా శైథిల్యం డి) గనుల తవ్వకం

37. 'అంతర్జాతీయ ప్రకృతి వైపరీత్యాల తగ్గింపు దశాబ్దం'గా యూఎన్‌వో ఏ కాలాన్ని ప్రకటించింది?
ఎ) 2000-2010 బి) 1990-2000
సి) 2005-2015 డి) 2010-2020

38. కింది వాటిలో 'కేంద్రీయ ఉద్వేదనం' ద్వారా ఏర్పడిన అగ్నిపర్వతం ఏది?
ఎ) ఎట్నా బి) క్రాకటోవా
సి) కిలిమంజారో డి) హేల్యాకోలా

39. కింది వాటిలో ప్రపంచ మధ్య పర్వత మేఖలలో ఉన్న అగ్నిపర్వతం ఏది?
ఎ) వెసూవియస్ బి) ఫ్యూజియామా
సి) బారెన్ డి) మానాలోవా

40. 'మధ్యధరా సముద్రపు దీపస్తంభం' అని ఏ అగ్నిపర్వతాన్ని పిలుస్తారు?
ఎ) కిలిమంజారో బి) స్ట్రాంబోలి
సి) నార్కొండం డి) ఫ్యూజియామా

41. సార్క్ దేశాల విపత్తు నిర్వహణ కేంద్రం ఎక్కడ ఉంది?
ఎ) ఢాకా బి) కొలంబో
సి) ఖాట్మండ్ డి) న్యూఢిల్లీ

42. ప్రపంచ విపత్తు నివేదికను ఎవరు తయారు చేస్తారు?
ఎ) యూఎన్‌వో
బి) ఇంటిగ్రేటెడ్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ చేంజ్
సి) ఇంటర్నేషనల్ రెడ్‌క్రాస్ సొసైటీ
డి) ఇంటర్నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఆర్గనైజేషన్

43. విపత్తు నిర్వహణలో అత్యంత ముఖ్యమైన అంశం ఏది?
ఎ) ఉపశమన చర్యలు
బి) విపత్తు హెచ్చరిక సి) పునరావాసం
డి) నష్ట నివారణ చర్యలు

సమాధానాలు

1) బి	2) డి	3) ఎ	4) డి	5) ఎ
6) డి	7) డి	8) బి	9) డి	10) ఎ
11) బి	12) ఎ	13) ఎ	14) డి	15) సి
16) ఎ	17) డి	18) బి	19) డి	20) బి
21) బి	22) ఎ	23) బి	24) ఎ	25) సి
26) బి	27) డి	28) సి	29) ఎ	30) సి
31) బి	32) డి	33) ఎ	34) డి	35) సి
36) ఎ	37) బి	38) ఎ	39) ఎ	40) బి
41) డి	42) సి	43) బి		

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. ఆఫ్రికాలోని 'గుడ్‌హోప్ అగ్రం' వద్ద భూకంపం సంభవించింది. దాని 'S' తరంగాలు కింది వాటిలో ఏ ప్రాంతానికి ముందుగా చేరుతాయి? *(డీఎస్సీ-2012)*
ఎ) బ్రెజిల్ బి) ఈజిప్ట్
సి) ఆస్ట్రేలియా డి) అంటార్కిటికా

2. 2004లో హిందూ మహాసముద్రంలో వచ్చిన చారిత్రాత్మక సునామీ మాగ్నిట్యూడ్ ఎంత? *(డీఎస్సీ-2012)*
ఎ) 6.0 బి) 7.0
సి) 8.0 డి) 9.0

3. ప్రపంచంలో అత్యంత చురుకుగా ఉన్న అగ్నిపర్వతం ఏది? *(టెట్-2017)*
ఎ) మౌంట్ వెసూవియస్
బి) స్ట్రాంబోలి
సి) మౌంట్ కిలిమంజారో
డి) ఫ్యూజియామా


4. మెక్సికో సింధుశాఖలో ఏర్పడే చక్రవాతాలను ఏమంటారు? *(టెట్- 2014)*
ఎ) టైఫూన్లు బి) హరికేన్లు
సి) సైక్లోన్లు డి) విల్లీ-విల్లీ

5. ద్రవ పదార్థాల ద్వారా ప్రసరించలేని భూకంప తరంగాలు ఏవి? *(డీఎస్సీ-2006)*
ఎ) S తరంగాలు బి) M తరంగాలు
సి) L తరంగాలు డి) P తరంగాలు

సమాధానాలు

1) బి 2) డి 3) బి 4) బి 5) ఎ

అంకెలు కలపండి రంగులు వేయండి





పక్కన రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

నాన్నా చెప్పవా

గాల్లోంచి నీటిని వేరు చేయవచ్చా?




గాల్లో అనేక వాయువులతో పాటు నీటి ఆవిరి కూడా ఉంటుందన్న సంగతి మీకు తెలుసు కదా. గాలి లోని ఈ నీటి ఆవిరిని చల్లార్చి, వేరు చేయడం ద్వారా మనం మంచి తాగునీటిని పొందవచ్చు. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకుని ''వాటర్ మిల్'' (జలయంత్రం) పేరుతో శాస్త్రజ్ఞులు ఈ మధ్యనే ఒక ప్రత్యేక పరికరాన్ని రూపొందించారు. వాటర్ ఫిల్టర్ లాగా చాలా సులభంగా వాడుకొనేందుకు వీలయ్యే ఈ సాధనం త్వరలోనే ప్రపంచమంతటా అందుబాటులోకి వస్తుందని అంటున్నారు. ఏ ప్రదేశంలో ఉంచినప్పటికీ అక్కడి గాలిని స్వీకరించి, అందులోని నీటి ఆవిరిని వేరుచేసి, దానిని చల్లార్చి నీరుగా మార్చి ఈ పరికరం మనకు అందిస్తుంది. ఎడారి ప్రాంతాలు, నీటికి కటకటగా వుండే ప్రాంతాల వారికి 'వాటర్‌మిల్' ఒక వరం లాంటిదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే ఇప్పటికి కొన్ని వేల సంవత్సరాల కిందట మన భూగోళం మీద కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇలాంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ తమ నీటి అవసరాలను తీర్చుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. క్రిమియా అనే ఎడారి ప్రాంతంలో నివసించే ప్రజలు దాదాపుగా ఒక పిరమిడ్ ఆకారంలో వుండే కట్టడాలను నిర్మించి వాటి సాయంతో మంచినీటిని ఉత్పత్తి చేసుకునే వారు.


సముద్రం నుంచి బయలుదేరి ఎడారి మీదుగా ప్రయాణించే గాలి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్ల ద్వారా పిరమిడ్ (లాంటి కట్టడం) లోకి వెళ్లేది. ఆ వేడిగాలి పిరమిడ్‌లోకి వెళ్లగానే దాని లోపలి గోడలకు తగిలి చల్లబడేది. ఇందుకు అనువుగా ఆ కట్టడం లోపలి గోడల్లో లెక్కలేనన్ని రంధ్రాలు, చిన్న చిన్న సొరంగ మార్గాలు వుండేవి. ఇలా సముద్రపు గాలి చల్లబడగానే అందులోని నీటి ఆవిరి చిన్న చిన్న తుంపరల్లాగా పిరమిడ్ గోడలకు అంటుకొనేది. ఈ ప్రక్రియ మళ్లీ మళ్లీ జరుగుతూ వుండడంతో చిన్న చిన్న నీటి తుంపరలు క్రమేణా పెద్ద చుక్కలుగా మారి, రాతి కట్టడం గోడల వెంబడి జారి కిందికి చేరుకునేవి. ఆ విధంగా కట్టడం కింది భాగంలో పెద్ద మొత్తంలోనే నీరు సేకరించబడేది. పురాతత్వ శాస్త్రజ్ఞులు జరిపిన తవ్వకాలలో ఇలాంటి కట్టడాలు బయట పడినప్పుడు వారి తెలివితేటలకు నిజంగానే అందరూ ముక్కుమీద వేలేసుకున్నారు.

లెక్కించండి

కింది బొమ్మలో ఎన్ని త్రికోణాలు ఉన్నాయో లెక్కించండి



కింద ఇచ్చిన ఆవు బొమ్మను పక్కన ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



పక్కన ఉన్న ఆరు నీడలలో కింద రంగులలో ఉన్న బొమ్మ అసలైన నీడ ఏదో గుర్తించండి



లెక్కించండి జవాబు: 28

చస్తే బతికునోళ్లకు చావే..



శవాన్ని పొలాల పైనుంచి మోసుకెళుతున్న దళితులు

తరాలు మారినా ఏర్పేడు మండలం కోబాక దళితుల తలరాతలు మారడం లేదు. శ్మశానానికి కూడా దారి లేక పోవడంతో శవాన్ని దహన క్రియలకు తీసుకెళ్లాలంటే బతికునోళ్లకు చచ్చే చావస్తోంది. గ్రామంలో 120 కుటుంబాలు ఉన్నాయి. గ్రామ సమీపంలోని స్వర్ణముఖి నది వద్ద శ్మశానం ఉంది. గ్రామం నుంచి ఇక్కడికి 2 కిలోమీటర్ల దూరం ఉంది. రోడ్డు సౌకర్యం లేదు. అగ్రవర్ణాలవారి పొలాల మీదుగా శవాలను మోసుకెళ్లాలి. పంటలు సాగులో ఉంటే రైతులు ఒక్కోసారి అభ్యంతరం చెబుతారు. శ్మశానానికి దారి ఏర్పాటు చేయాలని అధికారులకు నేరుగా, జన్మభూమి సభల్లో వినతులు ఇస్తున్నా ఖననమై పోతున్నాయి. శనివారం కోబాక దళితవాడకు చెందిన నాగరత్నం(47) మృతిచెందాడు. ఆదివారం శవాన్ని దహనక్రియలకు తీసుకెళ్లాలంటే బంధుమిత్రులు నానా అగచాట్లు పడ్డారు. ప్రస్తుతం పొలాల్లో పంటలు సాగులో ఉన్నాయి. ఈపంటల మీదుగా శవాన్ని తీసుకెళ్లకూడదని తొలుత రైతులు అభ్యంతరం చెప్పారు. తర్వాత మానవతా దృక్పథంతో అంగీకరించారు. పొలాల్లో ఎగుడు దిగుడు పల్లాల్లో శవాన్ని మోసేవారు పడిన అవస్థలు అన్నీఇన్నీ కావు. -ఏర్పేడు

బాబోయ్ పులి..



కొత్తపల్లె గ్రామంలో ఇంటి పైకప్పుపై 'పులి'

గుర్రంకొండ మండల పల్లెల్లో ఇళ్లపై పులి దర్శనమిస్తోంది. పులి అంటే నిజంగా కాదు.. బొమ్మపులి. కోతులను కట్టడి చేసేందుకు గ్రామస్తులు చేసిన వినూత్న ప్రయత్నం ఇది. పల్లెల్లో కోతుల బెడద ఎక్కువగా ఉంది. రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం ఇళ్లకు తాళాలు వేసి పొలాల వద్దకు వెళుతుంటారు. ఈ సమయంలో కోతులు ఇళ్ల పరిసరాల్లో నానా బీభత్సం చేస్తున్నాయి. ఇళ్ల పెరళ్లలో మొక్కలను పీకిపారేస్తున్నాయి. కొబ్బరి చెట్లను పీకిపందిరి వేస్తున్నాయి. కిటికీల్లో నుంచి దూరి ఇళ్లలోని వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. కోతుల దాడికి చెక్ చెప్పేందుకు గ్రామస్తులు ఉపాయం ఆలోచించారు. ఒకరిద్దరు తొలుత ఇంటి పైకప్పుపై, పెరడులో పులి బొమ్మను పెట్టారు. పులిబొమ్మ ఉన్న పరిసరాల వైపు కోతులు రావడం మానేశాయి. నాలుగు రోజులుగా కొత్తపల్లెలో రైతులు ఇళ్లపై పులి బొమ్మలను ఏర్పాటు చేసుకుంటున్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ బొమ్మలను చూసి నిజం పులిగా కోతులు భ్రమిస్తున్నాయని, కొంతమేరకు ఉపశమనంగా ఉందని తెలిపారు.

-గుర్రంకొండ

అండర్-19 త్రోబాల్ రాష్ట్ర జట్టు కోచ్‌గా చిన్నప్ప



పీడీ చిన్నప్ప

చంద్రగిరి: న్యూఢిల్లీలో జనవరి 3 నుంచి 9వ తేదీ వరకు జరగనున్న అండర్–19 త్రోబాల్ రాష్ట్ర జట్టుకు కోచ్‌గా మండల పరిధిలోని ఏ.రంగంపేట ఉన్నత పాఠశాల పీడీ చిన్నప్ప నియమితులయ్యారు. ఈమేర కు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి. చిన్నప్ప ఆధ్వర్యంలో త్రోబాల్ రాష్ట్ర జట్టు ఆదివారం తిరుపతి నుంచి ఢిల్లీకి పయనమయ్యింది. గతంలో ఈయన త్రోబాల్, టెన్నికాయిట్ జాతీయ స్థాయి పోటీలకు అంపైర్‌గా కూడా పనిచేశారు. ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకముంచి రాష్ట్ర జట్టు కోచ్‌గా నియమించిన ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీలో జరగనున్న పోటీల్లో ఏపీ సత్తా చాటనుందని తెలిపారు.

రెజ్లింగ్ రాష్ట్ర పోటీలకు జిల్లా జట్ల ఎంపిక



ఎంపికైన సబ్ జూనియర్, జూనియర్ క్రీడా జట్లు

తిరుపతి స్పోర్ట్స్: రెజ్లింగ్ రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా బాల,బాలికల జట్లను ఎంపిక చేసినట్టు రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సురేంద్రరెడ్డి తెలిపారు. తిరుపతిలో ఆదివారం శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జిల్లా స్థాయి సబ్ జూనియర్స్, జూనియర్స్ విభాగాలలో క్రీడాకారులను ఎంపిక చేశామన్నారు. పోటీలను శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ పరిపాలనాధికారిణి వరలక్ష్మి, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం ఈ పోటీలను ప్రారంభించారు. ఎంపికైన జూనియర్ బాల బాలికల రెజ్లింగ్ జట్లు జనవరి 10వ తేదీ నుంచి ఒంగోలులో నిర్వహించే రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని తెలిపారు సబ్ జూనియర్ జట్లు జనవరి 20న కడపలో జరిగే రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్‌లో పాల్గొంటాయని పేర్కొన్నారు.

బీఎస్ఎన్ఎల్ ఉచితకాల్స్‌లో మార్పు

తిరుపతి అర్బన్: బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ వినియోగదారులకు అందిస్తున్న ఉచిత కాల్స్‌లో మార్పు చేసినట్లు ఆ సంస్థ మార్కెటింగ్ ఏజీఎం ఎస్.వెంకోబరావు తెలిపారు. ల్యాండ్‌లైన్ నుంచి దేశవ్యాప్తంగా చేసుకునే అన్ని ఉచితకాల్స్ రాత్రి తొమ్మిది గంటల నుంచి మరుసటిరోజు ఉదయం 7 వరకు అమల్లో ఉంది. సోమవారం నుంచి రాత్రి 10.30 నుంచి మరుసటిరోజు ఉదయం 6 గంటల వరకు మాత్రమే ఈ ఆఫర్ అమల్లో ఉండేలా మార్పు చేసినట్లు ఏజీఎం పేర్కొన్నారు.






www.sakshi.com
సాక్షి సిటీ
తిరుపతి
సోమవారం 1-1-2018



ఐదు గంటల్లో శ్రీవారి దర్శనం

సాక్షి, తిరుమల: తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ తగ్గింది. సాయంత్రం 6 గంటల వరకు 61,532 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఇదే సమయానికి 31 కంపార్ట్‌మెంట్లు నిండి నారాయణగిరి క్యూలో ఉన్న సర్వదర్శనం భక్తులకు 5గంటలు, టైంస్లాట్‌లోని కాలిబాట భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా లేవు. శ్రీవారి హుండీ కానుకలు రూ.1.79 కోట్లు అందాయి.











నేత్ర వ్యాధులపై జాగ్రత్త సుమా..


డాక్టర్ ఆర్.ఆర్ రెడ్డి

తిరుపతి (అలిపిరి): నేత్ర వ్యాధులపై జాగ్రత్త అవసరమని సింధూరి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆర్.ఆర్ రెడ్డి ప్రజలకు సూచించారు. కాటరాక్ట్, గ్లకోమా వంటి వ్యాధులపై అజాగ్రత్త వహిస్తే కంటి చూపు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. పోషకాహారంతో నేత్రవ్యాధులకు దూరంగా ఉండవచ్చని చెప్పారు. భారతదేశంలో పోషకాహార లోపం తో 80 శాతం అంధత్వానికి దారితీస్తోందన్నారు. ఎంఆర్ పల్లిలోని సింధూరి హాస్పిటల్లో నేత్ర వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో ఉంచామన్నారు.

రుమటాలజీతో దీర్ఘకాలిక కీళ్ల వ్యాధులు నయం


డాక్టర్ పి. దామోదరం

తిరుపతి (అలిపిరి) : రుమటాలజీ వైద్యంతో దీర్ఘకాలిక కీళ్ల వ్యాధులను నయం చేసుకోవచ్చని తిరుచానూరు మార్గంలోని శుభోదయ రుమటాలజీ ఆస్పత్రి అధినేత, సీనియర్ రుమటాలజిస్ట్ డాక్టర్ పి.దామోదరం తెలిపారు. రుమటాయిడ్ ఆర్థరైటిస్, లూపస్, వాస్కులైటిస్ వంటి 14 రకాల కీళ్ల వ్యాధులు ఉన్నాయని, వీటన్నింటిని ఈ వైద్యంతో నయం చేయవచ్చని సూచించారు. ఉదయం లేచినపుడు కీళ్లు బిగుసుకుపోవడం వ్యాధి ప్రాథమిక లక్షణమన్నారు. దీనిని సకాలంలో గుర్తిస్తే కీళ్ల సహజ గుణం కోల్పోయే ప్రమాదం ఉండదని తెలిపారు. తిరుపతి శుభోదయ రుమటాలజీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

గ్యాస్ట్రో సమస్యలకు మెరుగైన వైద్యం


డాక్టర్ కె. మధు

తిరుపతి (అలిపిరి): తిరుపతి సరోజినీదేవి రోడ్డులోని మధు గ్యాస్ట్రో అండ్ లివర్ క్లినిక్‌లో గ్యాస్ట్రో, లివర్ సమస్యలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు డాక్టర్ కె.మధు తెలిపారు. పెప్టిక్ అల్సర్, ఆహారం మింగలేకపోవడం, రక్త వాంతులు, కడుపు నొప్పి, పాంక్రియాస్ సమస్యలు, ఛాతిలో మంట, పొట్టలో నీరు చేరిపోవడం, పిత్తాశయంలో సమస్యలు, దీర్ఘకాలిక విరోచనాలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారు. కామెర్లు, హెపటైటిస్- బి, హెపటైటిస్- సి సమస్యలకు అత్యాధునిక చికిత్స అందిస్తున్నామని తెలిపారు. చిన్నపిల్లలలోని లివర్ సమస్యలకు చికిత్సా విధానం ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయన్నారు.

న్యూరో సమస్యలకు శాశ్వత పరిష్కారం


డాక్టర్ సుధాకర్ రావు

తిరుపతి (అలిపిరి): తిరుపతి రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని సుధాకర్ న్యూరో క్యూర్‌లో న్యూరో సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆస్పత్రి అధినేత డాక్టర్ ఎం. సుధాకర్ రావు అన్నారు. పక్షవాతం, మూర్చవ్యాధి, తల, మెడ, నడుము నొప్పులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. నరములు, కండరాల జబ్బులు, మెదడు, వెన్నుముక ఇన్‌ఫెక్షన్లు, తల, కాళ్లు, చేతులు వణుకు, మతిమరుపు, నిద్ర, మానసిక సమస్యలకు ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.

ఎం.ఎం ఆస్పత్రిలో ల్యాప్రోస్కోపిక్ సర్జరీలు


డాక్టర్ అన్వర్ బాషా

తిరుపతి (అలిపిరి): తిరుపతి కేటీ రోడ్డులోని ఎం.ఎం. ఆస్పత్రిలో అపెండిక్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్, హెర్నియాలకు ల్యాప్రోస్కోపిక్ ద్వారా సర్జరీలు నిర్వహించనున్నట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ ఎస్.అన్వర్ బాషా తెలిపారు. మొలలకు ఆపరేషన్ లేకుండా ఐ.ఆర్.సి‌తో చికిత్స నిర్వహించడం తమ ప్రత్యేకత అని చెప్పారు. రొమ్ము, గర్భ, చిన్న, పెద్ద పేగు, థైరాయిడ్ కేన్సర్లకు స్క్రీనింగ్ సర్జరీ అందుబాటులో ఉందన్నారు. అల్సర్, అసిడిటీ, గ్యాస్ట్రబుల్, అజీర్ణం, కడుపు నొప్పి సమస్యలకు వీడియో ఎండోస్కోపి ద్వారా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

ల్యాప్రోస్కోపిక్‌తో శస్త్ర చికిత్సలు


డాక్టర్ పూర్ణచంద్రరావు

తిరుపతి (అలిపిరి): హరేరామ హరే కృష్ణ రోడ్డులోని పూర్ణా రెమిడీ ఆస్పత్రిలో కోత, కుట్లు లేకుండా ల్యాపరోస్కోపిక్ ద్వారా మూత్రపిండాలు, సాధారణ శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పూర్ణచంద్రరావు తెలిపారు. ఆస్పత్రిలో ఎన్‌టీఆర్ వైద్య సేవ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా ఉచిత చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ప్రతి నెలా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు.

కె.ఆర్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలు



డాక్టర్ రమేష్ కాపిరెడ్డి

తిరుపతి (అలిపిరి): తిరుపతి పాత మెటర్నిటీ ఆస్పత్రి రోడ్డులోని కె.ఆర్ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ రమేష్ కాపిరెడ్డి తెలిపారు. మొలలు, ఫిస్టులా తదితర సమస్యలకు అత్యాధునిక ల్యాపరోస్కోపిక్ ద్వారా ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక వైద్య సదుపాయాలు మరింత పెంచేందుకు త్వరలో కెఆర్ ఆస్పత్రి వరదరాజనగర్‌లోని పాత లోటస్ ఆస్పత్రికి మార్చనున్నట్లు తెలిపారు.

షుగరు, థైరాయిడ్‌కు అత్యాధునిక వైద్యం



డాక్టర్ శైలజ

తిరుపతి (అలిపిరి) : తిరుపతి రెడ్డి అండ్ రెడ్డి కాలనీలోని తిరుమల ఆస్పత్రిలో షుగరు, థైరాయిడ్ వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆస్పత్రి అధినేత డాక్టర్ శైలజ తెలిపారు. ప్రైవేట్ వైద్య రంగంలో చిత్తూరు జిల్లాలో తిరుపతిలో తొలి ఎండోక్రైనాలజిస్ట్‌తో వైద్యం అందిస్తున్న ఏకైక ఆస్పత్రి అని చెప్పారు. అదే విధంగా ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరి, ప్లాస్టిక్ సర్జరీ వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు.

డాక్టర్ సజ్జాస్‌లో చర్మ వ్యాధులకు లేజర్ చికిత్స



డాక్టర్ సజ్జా ప్రకాష్

తిరుపతి (అలిపిరి): తిరుపతి భవానీ నగర్‌లోని డాక్టర్ సజ్జాస్ స్కిన్ హెయిర్ అండ్ లేజర్ క్లినిక్‌లో చర్మ వ్యాధులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వైద్య సేవలందిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత, ప్రముఖ డెర్మటాలజిస్ట్ డాక్టర్ సజ్జా ప్రకాష్ తెలిపారు. నగర ప్రజలకు రాయితీతో వైద్య సేవలు అందిస్తున్నామని చెప్పారు. హెయిర్ లాస్ థెరపీ, బాడీ షేపింగ్, మెడీ ఫేషియల్స్, చర్మ వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో వుంచామన్నారు.

థైరాయిడ్ కేన్సర్‌కు ఆధునిక వైద్యం



డాక్టర్ సూర్యసేన్

తిరుపతి (అలిపిరి): తిరుపతి త్యాగరాజమండపం వెనుక ఉన్న టి.నగర్‌లోని శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో థైరాయిడ్ కేన్సర్‌కు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత డాక్టర్ సూర్యసేన్ తెలిపారు. ఆస్పత్రిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్, సీటీ స్కానింగ్ వంటి సదుపాయాలు అందుబాటులో వున్నాయన్నారు. శ్రీనివాస సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిలో థైరాయిడ్ కేన్సర్‌కు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

గుండె వ్యాధులకు మెరుగైన వైద్యం



డాక్టర్ యుగంధర్

తిరుపతి (అలిపిరి): శ్రీ వెంకటసాయి హృదయాలయలో గుండె వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి అధినేత, ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ యుగంధర్ పేర్కొన్నారు. చాతి వద్ద నొప్పి వచ్చిన వెంటనే గుండె వైద్య నిపుణున్ని సంప్రదించి కారణాలను తెలుసుకోవడం ఉత్తమమని చెప్పారు. శ్రీ వెంకటసాయి హృదయాలయలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వకుల ఆస్పత్రిలో అత్యుత్తమ చికిత్స



డాక్టర్ త్రినాథ రావు

తిరుపతి (అలిపిరి): తిరుపతి నర్సింహతీర్థం రోడ్డులోని వకుల ఆయుర్వేద ఆస్పత్రిలో దీర్ఘకాలిక వ్యాధులకు అత్యుత్తమ ఆయుర్వేద చికిత్స ద్వారా శాశ్వత పరిష్కారం పొందవచ్చని ఆస్పత్రి అధినేత డి.సి గురువయ్య పేర్కొన్నారు. డాక్టర్ త్రినాథ రావు ఆధ్వర్యంలో పంచకర్మ, క్షారసూత్ర విభాగాల్లో జాయింట్, న్యూరో, సొరియాసిస్, మైగ్రేన్, పైల్స్ తదితర సమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆయుర్వేద చికిత్స నిమిత్తం కేరళ నుంచి థెరపిస్టులను రప్పించి ఖరీదైన వైద్యాన్ని తిరుపతి ప్రజల కోసం అతి తక్కవకే అందిస్తున్నామని ఆస్పత్రి డైరెక్టర్ తనూజ్‌కుమార్ రెడ్డి తెలిపారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు 2018
Sii
C.SARADAMMA
Managing Director
SRISARADA IT INNOVATIONS PVT. LTD
#23-8-160, 2nd Floor, M.R.Palli Circle, Air By-pass Road,
Tirupati - 517 502, Cell: +91 9030547999
Email: md@ssiinnovation.com, c.sarada09@gmail.com
www.ssiinnovation.com


2018 నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
జిల్లా ప్రజలకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు
కోర్టు సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ కొత్త సంవత్సరంలో
అందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని కోరుకుంటూ...
నాగపట్ల రాజగోపాల్
M.A., M.L., Ph.D
సుప్రీంకోర్టు అడ్వకేట్
సెల్: 9505719719, 9666732269


నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు,
మిత్రులకు, తిరుపతి నగర ప్రజలకు,
నూతన సంవత్సర శుభాకాంక్షలు
M.N.M KRISHNASWAMY
MODALIAR &SONS
HPC Petro Dealer, Opp. Bills Hotel, Tirupati, Cell: 9849043718


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018
మా కస్టమర్లకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తిరుపతి ప్రజలకు
మా హృదయపూర్వక నూతన సంవత్సర
శుభాకాంక్షలు.
ఎస్.నాగరాజు (ప్రొప్రయిటర్)
సెల్: 9666599389,
9000574362
అరవింద్
అరవింద్ మ్యారేజ్ కాంట్రాక్టర్
వివాహాది శుభకార్యములకు, ఫంక్షన్లకు క్యాటరింగ్ చేయబడును.
మరియు డోర్ డెలివరీ చేయబడును.
#8-9/2, ఎల్.వి. కళ్యాణ మండపం వెనుక, పద్మావతిపురం, తిరుచానూరు రోడ్డు, తిరుపతి


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
వైద్య రంగంలో
విశేష సేవలందిస్తున్న
మా అన్న డా॥ వసుపులేటి
హరిప్రసాద్ గారికి
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
నూతన సంవత్సర
మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
డా॥ వసుపులేటి హరిప్రసాద్ గారికి
మాజీ టీటీడీ బోర్డు సభ్యులు, చైర్మన్ లోటస్ హాస్పిటల్
జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు
వి.సుధీర్ రాయల్
జనసేన పార్టీ యువనాయకులు
చందు
జనసేన పార్టీ యువనాయకులు
రంజిత్
జనసేన పార్టీ యువనాయకులు


నూతన సంవత్సర 2018 శుభాకాంక్షలు
B.Tech, Diploma ఇంటర్ సబ్జెక్ట్
NEET, AIIMS, పాలిటెక్నిక్ &
APRJC ఎంట్రన్స్, RRB,SSC
Bank & All కాంపిటీటివ్
ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కు కోచింగ్ ఇవ్వబడును
పూర్ణ సాయి కోచింగ్
డా॥ పైడరావ్ బిల్డింగ్, సింధు ఫాస్ట్‌ఫుడ్ ప్రక్క సందు,
భవానీ నగర్ సర్కిల్, తిరుపతి, సెల్: 9399919861


కిషన్స్
రాగం
ఆర్కెస్ట్రా
HAPPY NEW YEAR 2018
95507 50505


ఎటువంటి విద్యార్హత లేకపోయినా!
Happy New Year
Inter / SSC Pass or Fail ?
Join B.A / B.Com (18+ through Entrance)
Admission Guidance
B.A / B.Com / B.Sc / BBM / M.A / M.Com / MBA / M.Sc
✤ Eligible for All Government Jobs
Contact : 9848532709


మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
SAVE WATER - SMART HOME
మీ ఇంటి ఓవర్‌హెడ్ ట్యాంక్ నిండిందా?
అయితే మీకు కావాలి!
ఆటోమేటిక్ వాటర్ పంప్ కంట్రోలర్
1 Year WARRANTY
SAVE WATER
AUTOMATIC WATER PUMP CONTROLLER
An ISO 9001-2008 Certified Company
Call for Free Demo
9397971117
SRI VARI WATER SOLUTIONS
#200, Marrimanu street, Nethaji Road, Tirupati
WEBSITE : WWW.SRIVARIWATERSOLUTIONS.IN


నూతన సంవత్సర శుభాకాంక్షలు
2018
విద్యార్థిని, విద్యార్థులకు మరియు
వారి తల్లిదండ్రులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
G.Neeraja Srinivas
B.Sc., B.Ed.,
Correspondent
Sri Vidyanikethan E.M. High School
Satyanarayana Puram, TIRUPATI. Cell: 9966466511


Say it Wishes with
Rose Amor
Roses that Last Forever
JUST RS. 999 ONLY WITH US
Blue Petals
✆:98480 49700, 0877-2254050
TILAK ROAD, TIRUPATI
Our Branch at International Airport


నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రజలకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ఖాతాదారులకు,
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
2018
SRI GOPI KRISHNA OIL TRADERS
Beri Street, Tirupati, Ph:2220248
HOTEL GOPI KRISHNA & HOTEL SUNIL KRISHNA
Old Tiruchanoor Road, Tirupati,
Ph:0877-2284417, 2284418, 8886602345, 80999 80999


2018 నూతనసంవత్సర
శుభాకాంక్షలు
కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన శుభాకాంక్షలు తెలియజేస్తూ....
BALAJI P.V.C. DECORS
PVC Doors, Cupboards
Distributors of : Hi-Tech India (PVC) for Rayalaseema
Rajshree solid PVC Doors, Nandhi PVC Doors
D.No. 9-100, M.R. Palli Road,
Amaravathi Nagar,
TIRUPATI - 517 502
P.Harikrishna
M.B.A.,
0877-2244752, 9849178752


నూతన సంవత్సర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తిరుపతి ప్రజలకు
నా హృదయపూర్వక
నూతన సంవత్సర
శుభాకాంక్షలు.
2018
శ్రీమతి ఆర్.కె. శ్యామల, శ్రీ ఆర్.కె. చలపతి
శ్రీ అన్నపూర్ణ క్యాటరింగ్ సర్వీస్ హోటల్ అన్నపూర్ణ
చెన్నై హైవే,తిరుపతి రోడ్డు, తిరుపతి, లక్ష్మీపురం, తిరుచానూరు రోడ్, తిరుపతి.
సెల్: 93464 99048, 99598 73904, 9391334785
గమనిక: - అన్ని రకాల శుభకార్యాలకు, పెళ్లిళ్లకు & పార్టీలకు రుచికరమైన
శాఖాహార & మాంసాహారాలతో ఆర్డర్లపై క్యాటరింగ్ చేయబడును.


ప్రేమ్స్
Full of Surprises
Beside Indus Ind Bank
Annarao Circle
Tirupati -
Cell: 70130 33074,
9030457173
ఈ కొత్త సంవత్సరం మీ ఇంటి అందాలను
మరింత అందంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారా?
అయితే రండి...
ప్రేమ్స్ డెకార్స్‌కు విచ్చేయండి
2018
నూతన సంవత్సర శుభాకాంక్షలతో...
నూతన మోడల్స్, కొత్త డిజైన్లు, గిఫ్ట్‌లు
Specialists in
✦ Interiors
✦ Gifts Items
✦ The Body Shop
✦ Event Management
10% off
Discount
for a minimum
Order of Rs.500

నవ సంకల్పం

Praja Sankalpa Yaatra



ముదివేడులో జగన్‌మోహన్ రెడ్డితో కలసి పాదయాత్రలో పాల్గొన్న అభిమానులు



చిన్నారికి విజయమ్మ అని నామకరణం చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డి



నోటమాటరాని రైతులు
'పట్టు' తప్పుతున్న అన్నదాతలు
అప్పుల కుంపటిలో అక్కాచెల్లెమ్మలు
వైద్యానికి దూరమవుతున్న బడుగు జీవులు
పింఛన్ కోసం ఎదురు చూస్తున్న అవ్వాతాతలు..
కరువు నేలపై కంటికి కన్పించే దృశ్యాలు.

కొత్త ఏడాది సరికొత్తగా ఉండాలని..
సమస్యలన్నీ సమసిపోవాలని..
కర్షకుల కష్టాలు తొలగిపోవాలని..
రాజన్న కలలు నెరవేరాలని..
నవ సంకల్పంతో అడుగులేస్తున్న జగనన్నకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా మూడో రోజు ఆదివారం జననేతకు తంబళ్లపల్లె నీరాజనం పలికింది.

కొండంత ఓదార్పు



పెద్దమ్మకు ధైర్యం చెబుతున్న జగన్

పెద్ద దిక్కు నువ్వే



అవ్వ సమస్యను ఆలకిస్తూ..

సంతోషాల సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ

అన్న దీవెన



చెల్లెమ్మను ఆశీర్వదిస్తూ..



సంఘ మిత్రల సమస్యలు వింటూ..

కొండంత ఆసరా..



అవ్వా.. మీ వెంటే ఉంటా..

జ'గ'నానందం



జగన్‌ను చూసేందుకు మేడలెక్కిన అభిమానులు

ఆరోగ్యంపై ఆరా



కన్నీళ్లు తుడుస్తూ..

భవిష్యత్‌కు భరోసా



రాజన్న బిడ్డను చూసి ఆనందం

ఆప్యాయతకు అండ



కష్టాలు వింటూ ..



భవిష్యత్తుకు బాటలు

విరిసి..మురిసి



పూల బాటలో పాదయాత్ర



అన్నకు సమస్యలు వివరిస్తూ..



ఉప్పొంగిన అభిమానం



అన్నయ్యతో చెల్లెమ్మలు



నిఘా నీడ : డ్రోన్ కెమెరాలతో పరిశీలన



మహా నివాళి: వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించేందుకు వెళుతున్న జగన్‌మోహన్ రెడ్డి

ఓటేయలేదని..



'అయ్యా.. రెండేళ్ల క్రితం నాకు యాక్సిడెంట్ అయ్యి కాలు విరిగింది. ఆస్పత్రికి వెళితే కాలు తీసేసినారు. తిండి కూడా లేకుండా అల్లాడతా ఉండా. పింఛన్ కోసం రెండుసార్లు జన్మభూమిలో కాగితాలిచ్చినా. ఓసారి పేరు కూడా వచ్చింది. కానీ నేను టీడీపీ వాడిని కాదని పింఛన్ ఆపేసినారు' అంటూ తంబళ్లపల్లెలోని రేణిమాకులపల్లెకు చెందిన జబ్బార్ వాపోయాడు. మీరే న్యాయం చేయాలంటూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభ్యర్థించాడు. రేణిమాకులపల్లెకు చెందిన 48 ఏళ్ల మహబూబ్‌బాషా మాట్లాడుతూ తనకు పుట్టిన కొన్నాళ్లకే రెండు కాళ్లూ పనిచేయడం మానేశాయని, పింఛన్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు వాపోయాడు. – చిత్తూరు అర్బన్

'పట్టు'తప్పుతున్నాం!



'పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలో పట్టు రైతులకు గవర్నమెంటు మంచి ఇన్‌సెంటివ్ ఇస్తా ఉండాది. మన ప్రభుత్వం ఏమీ పట్టించుకోవడం లేదు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఏటా ఆరు పంటలు వేస్తా ఉండాం. ఎప్పుడూ రైతు అడిగిన ధర ఇవ్వలేదు. పట్టు గూళ్లు అమ్మితే.. కష్టం కూడా దక్కేదిలేదు. మీరు పెద్ద మనసు చేసుకుని పట్టుగూళ్లకు రూ.వంద ఇన్‌సెంటివ్ ఇస్తే మాబోటి రైతులకు ఎంతో మేలు జరుగుతుంది..' అంటూ ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డిని మదనపల్లె కోళ్ల బైలుకు చెందిన అక్కుల్‌రెడ్డి కోరారు. – చిత్తూరు అర్బన్

ప్రశ్నిస్తే అరెస్టులు



'అన్నా.. 18 ఏళ్లుగా వెలుగు పథకంలో పనిచేస్తున్నాం. ఇప్పుడు సంఘమిత్రలుగా ఉన్నాం. ప్రభుత్వం చేపట్టే ప్రతి ఒక్క పనినీ ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. ప్రతి పల్లెకూ తిరుగుతున్నాం. కానీ మాకిచ్చేది నెలకు రూ.1,250లే. అది కూడా గ్రామ సంఘం నుంచి తీసుకోమంటా ఉండారు. కనీసం ఉద్యోగ భద్రత లేదు. దానిక్కూడా బాధ లేదు. మమ్మల్ని మనుషులుగా గుర్తిస్తేచాలు. మా డిమాండ్లపై ప్రభుత్వాన్ని నిలదీద్దీమన్నా.. ధర్నా చేద్దామనుకున్నా వెంటనే అరెస్టు చేసేస్తా ఉండారు. ఇదేం పద్ధతన్నా' అంటూ తంబళ్లపల్లె మండలం ఎర్రసానిపల్లెకు చెందిన మహిళలు ప్రతిపక్ష నేత జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. సంఘమిత్ర వ్యవస్థను పటిష్టం చేయాలని, నెలకు రూ.15 వేల వేతనం ఇవ్వాలని కోరారు. – చిత్తూరు అర్బన్

బాబు మోసం



'డ్వాక్రా రుణాల మాఫీ పేరిట సీఎం చంద్రబాబు మహిళా లోకాన్ని మోసం చేశారు. ఇప్పుడు పసుపు కుంకుమ పేరుతో మూడు వేల రూపాయలిచ్చి, అదికూడా అకౌంట్లో నుంచి డ్రా చేసుకోకూడదని ఆంక్షలు పెట్టారు. పావలా వడ్డీ కూడా రద్దు చేయలేదు. వాటిపై రూ.1.5 పైసలు వడ్డీ కడుతున్నాం' అంటూ జల్లావారిపల్లెకు చెందిన గణేష్ మహిళా సంఘ సభ్యురాలు సరస్వతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న మహిళలు జగన్‌మోహన్ రెడ్డికి కష్టాలు తెలియజేశారు. – తంబళ్లపల్లె